

చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి


కలెక్టర్ ఇలా త్రిపాఠి

8వ పేజీలో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17, జనవరి 2025 16 పేజీలు



# గ్రామాల్లో.. సర్వే షురూ



## పారదర్శకంగా పథకాల అమలుకు చర్యలు

## గ్రామ సభల్లో లబ్ధిదారుల వివరాల వెల్లడి

## గ్రామాల్లో పర్యటిస్తున్న బృందాలు

## ప్రతిష్టాత్మక పథకాల అమలుపై ఫోకస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులతో కూడిన బృందాలు గ్రామాల్లో, పట్టణాల్లో సర్వే ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ల సూచనల మేరకు సర్వే గురువారం ప్రారంభమైంది. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగా గ్రామాల్లో అధికారులు విచారణ చేశారు. రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వనుంది.

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈనెల 26న నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు చర్యలు తీసుకుంటుంది. పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఎంత మేరకు పారదర్శకత అమలు జరుగుతుందో జాబితాలు ప్రకటిస్తే కానీ అర్థమవుతుంది. ఇప్పటికే అక్కడక్కడ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జాబితాలు ప్రకటించిన తర్వాత అర్హులకు పథకాలు ఇస్తున్నారా రాజకీయ ప్రమేయం చోటు చేసుకుందా అనేది స్పష్టత రానుంది. ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డు పంపిణీ ఈ నాలుగు పథకాలను ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26న అమలు చేసేందుకు నిర్ణయించింది.

# ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీ కొట్టిన కారు తల్లీకూతురు మృతి మరో ఐదుగురికి గాయాలు

భువనగిరి రూరల్ జనవరి 16 ప్రభాతవార్త : వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీకూతురు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకట్రామ్ తండాకు చెందిన భూక్య సంతోష్ సంక్రాంతి పండగ ముగించుకొని తన కుటుంబ సభ్యులతో పాటు అక్క బావతో కలిసి కారులో హైదరాబాద్‌కు వెళుతుండగా భువనగిరి పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల పల్లె రుచులు హోటల్ సమీపంలో ముందుగా వెళుతున్న లారీని కారు వెనుక నుండి అతివేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న సంతోష్ భార్య అనూష(28) కూతురు చైత్ర(7) అక్కడికక్కడే మృతి చెందారు.





2 లో..

# కొండగడప గ్రామంలో.. విషాదఛాయలు



## ఔరంగాబాద్ రోడ్డు ప్రమాదంలో కొండగడపకి చెందిన నలుగురు మృతి

## ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కన్నీరవుతున్న గ్రామస్తులు, బంధువులు

మోత్కూర్, జనవరి 16, ప్రభాతవార్త

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామం ఒకే కుటుంబానికి చెందిన ఔరంగాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండగడపకు చెందిన కృష్ణమూర్తి కుటుంబం కూతురి కొడుకు పుట్టి వెంట్రుకలు తీయడానికి బస్సు పై షిర్డీకి సోమవారం వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇతర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం కోసం తుఫాన్ వాహనాన్ని తీసుకొని వెళ్తున్న క్రమంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి శ్యాంశెట్టి

2వ పేజీలో..

# సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేర్చాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి,జనవరి 16 ప్రభాతవార్త:

నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం ఆత్మకూర్ మండలం లోని రాయిపల్లి, కాప్రాయి పల్లి గ్రామం, మోత్కూర్ మండలం లోని



2వ పేజీలో...

# గ్రామాల్లో సర్వే షురూ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి సర్వే కొనసాగిస్తున్నారు. ఈనెల 20 వరకు సర్వే జరుగుతుంది. అర్హులైన లబ్దిదారులను గుర్తిస్తారు. జాబితాలను సిద్ధం చేసి ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేస్తారు. ఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి సభల్లో అర్హుల వివరాలను ప్రకటిస్తారు. అభ్యంతరాలను సైతం స్వీకరిస్తారు. ఆ తర్వాతే నిజమైన లబ్ధిదారులకు పథకాలను వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింపచేలా పకడ్బందీ సర్వే చేస్తున్నారు. కొండలు, గుట్టలు కలిగిన ప్రాంతాలకు రైతు భరోసా వర్తించదు. ఇప్పటికే రైతు భరోసా అమలులో ప్రభుత్వము పలు సవరణలు చేసిన సంగతి తెలిసిందే. రైతుల అభిప్రాయ సేకరణ చేసి సన్న చిన్న కారు రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తింపచేయాలని నిర్ణయించిన క్రమంలో భూములు సాగులో ఉన్న వారికే రైతు భరోసా వర్తించేలా నిర్ణయించి వివరాలను ప్రకటించనుంది. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చెల్లించనున్నారు. ఈ పథకం అమల్లో కూడా పూర్తిస్థాయి సర్వే చేపట్టి అర్హులకు మాత్రమే అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లో, పట్టణాల్లో జరుగుతున్న సర్వేను ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తాసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు సర్వేను పరిశీలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు సర్వేను పరిశీలించే బాధ్యత అప్పగించారు. ఎప్పటికప్పుడు సర్వేను పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ గృహాలు కేటాయించారు. విచారణ పూర్తయింది. ఈనెల 26న లబ్దిదారుల వివరాలను ప్రకటించనున్నారు. గత దశాబ్ద కాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి త్వరలోనే మోక్షం కలగనుంది. కార్డుల మంజూరులో కూడా పారదర్శకత పాటిస్తామని అధికారులు అంటున్నప్పటికీ ఏ మేరకు అమలు జరుగుతుందో వేచి చూడాలి. ప్రతి ప్రభుత్వ పథకము పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. రేషన్ కార్డు లేక ఎంతోమంది అర్హులైన వారు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు. ఈ క్రమంలోనే గుర్తించిన ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిర్ణయించింది. ముఖ్యంగా సాగు యోగ్యం కానీ భూముల సర్వే క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారు. భూభారతి పోర్టర్ లో పొందుపరిచిన రెవెన్యూ గ్రామాల వారి వ్యవసాయ యోగ్యం కాని భూములను ఆయా గ్రామాల రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారులు సందర్శిస్తారు. వ్యవసాయ యోగ్యత లేని భూముల ప్రింట్ అవుట్ లు తీసుకొని గ్రామ మ్యాప్ గూగుల్ మ్యాప్ గ్రామపంచాయతీ లేఅవుట్ డిటిసిపి లేఅవుట్ భూసేకరణ రికార్డులు రెవెన్యూ రికార్డులు తో సరిపోల్చుకొని జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ జాబితాలను గ్రామ సభల్లో చదివి వినిపించి ఆమోదం పొందాలి. ఆ తర్వాత గ్రామాల వారీగా వ్యవసాయ యోగం కానీ భూముల జాబితాలను భూభారతి పోర్టల్ లోకి సంబంధిత అధికారి డిజిటల్ సంతకంతో అప్లోడ్ చేస్తారు. అప్లోడ్ చేసిన భూములకు రైతు భరోసా ఇవ్వకుండా మిగిలిన భూములకు ఈనెల 26 నుంచి పెట్టుబడి సాయం అందజేస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వము జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. గృహాలు, కాలనీలుగా మారిన అన్ని రకాల భూములకు రైతు భరోసా వర్తించదు. రియల్ ఎస్టేట్ వెంచర్లు రహదారులుగా మారిన భూములకు, గోదాములకు, పరిశ్రమలకు, మైనింగ్ కు ఉపయోగిస్తున్న భూములకు రైతు భరోసా వర్తించదు. రాళ్లు, రప్పలు, గుట్టలు తో నిండిన భూములకు, ప్రభుత్వం సేకరించిన వివిధ రకాల భూములకు సైతం రైతు భరోసా వర్తించదు. వీటన్నిటిని అధికారులు చేస్తున్న సర్వేలో పక్కకు పెట్టాల్సిందే. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటారు. గురువారం హుజూర్నగర్ తాసిల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులతో పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. రైతు భరోసా వర్తింపజేయడంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సర్వే పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు సలహాలు ఇచ్చారు. సర్వే సందర్భంగా బృందాలు సర్వే నెంబర్ల వారీగా పహాని లు గ్రామాల నక్ష వెంట తీసుకొని వెళ్లారు. ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములపై సర్వే సిబ్బందికి అవగాహన ఉండాలి. గ్రామాల్లో విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, కళ్యాణ మండపాలు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, చేపల చెరువు లు, ఈ సర్వే నెంబర్ లో ఉన్నాయో సర్వేలో పరిశీలించాలి. వ్యవసాయ భూముల్లో పక్కా భవనాలు నిర్మిస్తే వ్యవసాయానికి ఉపయోగపడనివిగా గుర్తించాలి. గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి సేకరించిన భూమి ఎవరు పేరుమీద ఉంది తదితర వివరాలను సర్వేలో తెలుసుకోవాలి. నాలా అనుమతి పొందిన భూముల విషయంలో కూడా నిశితంగా పరిశీలన చేయాలి. సర్వే బృందాలు ఎంతో జాగ్రత్తగా సర్వే చేయాల్సి ఉందని ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వే బృందాలకు సూచించారు. సర్వేలో అధికారులు నిమగ్నం అవ్వడంతో తాసిల్దార్ కార్యాలయాల్లో పనులు కొంతమేరకు స్తంభించిపోతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు కూడా సర్వే పనుల్లో నిమగ్నమయ్యా రు. ఏది ఏమైనప్పటికీ ఈనెల 25 వరకు అధికారులు ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాల అమలులో భాగంగా సర్వే పై ఫోకస్ పెట్టారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

సంతోష్ తో పాటు మరో కూతురు ప్రాణస్విని, బావ రవి, అక్క భవాని, కోడలు మోక్ష లకు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న భువనగిరి సీఐ చంద్రబాబు, ఎస్ హెచ్ ఓ సంతోష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ఓ సంతోష్ కుమార్ తెలిపారు.

# కొండగడుప గ్రామంలో విషాదఛాయలు

(మొదటి పేజీ తరువాయి..)

కృష్ణమూర్తి కుటుంబానికి చెందిన భార్య ప్రేమలత వయసు (55) ప్రేమలత కూతురు ప్రసన్న లక్ష్మి (40) ప్రేమలత మనవరాలు అక్షిత(22) మనమడు వైదిత (ఆరు నెలలు) ప్రమాదంలో మరణించారు. ఇంటి యజమాని శ్యామ్ శెట్టి కృష్ణమూర్తి తీవ్ర గాయాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బంధువులు తెలిపారు. ఒకే గ్రామం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించడంతో కొండగడప గ్రామంలో విషాద ఛాయలు అలుముకొని బంధువులు గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేర్చాలి

(మొదటి పేజీ తరువాయి..)



మసిపట్ల గ్రామపంచాయతీ పరిధిలో శివ నగర్ హామ్లెట్ గ్రామం, గుండాల గ్రామం లో నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళ) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరుని పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడారు, మీకు ఎన్ని ఎకరాల భూమి ఉందని, ఆ భూమి లో వ్యవసాయం చేస్తున్నారా, వ్యవసాయ యోగ్యమైన భూమి వుందా లేక రాళ్లు రప్పలు ఉన్నాయా అని తదితర వివరాలను సేకరించారు. అలాగే ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులను ప్రభుత్వం తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి లబ్దిదారులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్దిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అదే విధంగా ఈ సర్వే ప్రక్రియ ఈ నెల 20 కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని, ఆయా పత్రాలను పరిశీలించి, ఫార్మ్ లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల తహసీల్దార్ లు ప్రత్యేక అధికారి, ఆయా మండలాల, గ్రామాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పరిశ్రమల కాలుష్యంపై ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి

**చౌటుప్పల్, జనవరి 16 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతుందని, కాలుష్య సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాంకు ఆ పార్టీ జిల్లా కార్యవర్గం విన్నవించింది. ఈ మేరకు గురువారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి చౌటుప్పల్, రామన్నపేటలో నెలకొన్న కాలుష్య సమస్యలు, అంబుజ సిమెంట్ పరిశ్రమ మూలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా జిల్లాలోని చేనేత, రైతులు, కార్మిక, కర్షకుల సమస్యలపై విన్నవించారు. ఈ విషయంపై స్పందించిన కోదండరాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు డా౹౹నకరకంటి అశోక్, గంగసాని శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి మంచాల బాలక్రిష్ణారెడ్డి, చౌటుప్పల్, పోచంపల్లి మండలాల అధ్యక్షులు సంగిశెట్టి జనార్ధన్, జమ్మి గిరిబాబు, రామన్నపేట అధ్యక్షులు గద్దం యాదగిరి తదితరులున్నారు.



## సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

**: మండల ప్రత్యేక అధికారిణి జయశ్రీ**

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 16 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందించేలా నిరంతరం పాటుపడాలని జిల్లా భూ సేకరణ విభాగం అడిషనల్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి.జయశ్రీ అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన సందర్భంగా గురువారం ఆమె ఎంపిడిఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, ఎంపిఒలతో సమావేశమై సర్వే వివవరాలను సమీక్షించారు. తప్పులు లేకుండా సర్వే పూర్తి చేసి జిల్లా లోనే మండలాన్ని ఆదర్శంగా మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జయశ్రీని మండల అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఓ ప్రశాంతి, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ సిద్దార్థ తదితరులున్నారు.

# గువ్వల బాలరాజు ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

### పోలీసులు క్షమాపణ చెప్పాలి
### ఎమ్మార్పీఎస్ టీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు
### పొట్ట మురళి మాదిగ

**దేవరకొండ, జనవరి 16, ప్రభాతవార్త:** అచ్చంపేటలోని భ్రమరాంబిక దేవి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవంలో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం అక్కడి స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు, పోలీసులు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. పోలీసులు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు తొత్తులుగా వ్యవహరిస్తూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన గువ్వల బాలరాజును అవమానపరచడం బాధాకరమని మండిపడ్డారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ అయ్యప్ప స్వామి మాల లో ఉండి కూడా ఆలయం వద్ద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు అడుగడుగునా అవమానం, అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన గువ్వల బాలరాజు దంపతులను కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి ఆలయం బయటికి తోసివేశారని తెలిపారు. గువ్వల బాలరాజును కావాలని



టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేసి ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు, పోలీసుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పొట్ట మురళి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చందపేట మండల అధ్యక్షులు అందుకుల సైదులు మాదిగ, దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ మాదిగ, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కుక్కల మల్లయ్య మాదిగ, డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి ఈశ్వర్ మాదిగ, నాయకులు తరి గోవర్ధన్ మాదిగ, దర్శనం శివ మాదిగ, చాట్ల ప్రశాంత్ మాదిగ, కుక్క ముడి లక్ష్మయ్య మాదిగ, అంకురి శ్రీను మాదిగ తదితరులు ఉన్నారు,

# యంగ్ ఇండియా కే బోల్ సీజన్ 5 పోస్టర్ ఆవిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న కిన్నెర హరికృష్ణ




**దేవరకొండ, జనవరి 16, ప్రభాతవార్త:** జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్ 5 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గురువారం దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ నల్లగొండ జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పైన చేస్తున్న తప్పుడు ప్రచారాలను యువజన నాయకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం ద్వారా యువతలోని నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభను గుర్తించడానికి ఉపయోగపడుతుందని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణతో పాటు దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు, నేరేడు గొమ్ము మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు, డిండి మండల ఉపాధ్యక్షులు అడపాల రామ్ రెడ్డి పాల్గొన్నారు,

# సైబర్ క్రైమ్స్ పై అవగాహన

*నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం, వల్లపురం గ్రామాలలో గురువారం సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సైబర్ నేరాలపై, , సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని క్రిప్టో కాయిన్, బినాన్స్ ట్రేడింగ్ మోసాలు, బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు అన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు అన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930 వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్



మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి ,సైబర్ క్రైమ్ సీఐ లక్ష్మీ నారాయణ గారు నడి గూడెం ఎస్ ఐ అజయ్ కుమర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ మహేష్. సిరిపురం ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మానుకోట యాత్రను విజయవంతం చేయాలి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 16*



రాష్ట్ర ఉద్యమకారుల అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈనెల 19న మానుకోట యాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి జానకి రెడ్డి అన్నారు,గురువారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ జానకి రెడ్డి నివాసంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో నాగార్జునసాగర్ ఉద్యమకారులు ఐదవ వార్డు కౌన్సిలర్ హిరేకర్ రమేష్ జి,చంద్రమోళి నాయక్, వీరయ్య, దేశ్యనాయక్, పాల్గొన్నారు, ఈనెల వరంగల్ మానుకోట లో 19న ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల యాత్రను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న బాధితుల సెల్ ఫోన్స్ అప్పగించిన ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

*కొండమల్లేపల్లి, జనవరి 16 ప్రభాతవర్త*



ఇటీవల కాలంలో ఆదిరాల ఈదయ్య, మారపల్లి యాదయ్య, పాక రామకృష్ణ, రామావత్ అంజయ్య, భీమనోని ఈదయ్యలు తమ సెల్ ఫోన్స్ పోయాయని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఈసీఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టి ట్రేస్ చేసి సెల్ ఫోన్స్ లను ఛేదించి గురువారం ఫిర్యాదు దారులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.విధి నిర్వహణలో టెక్నాలజీ పరంగా చాకచక్యంగా వ్యవహరించి పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ పట్టుకున్న భాస్కర్, హేము నాయక్ లను సీఐ ధనుంజయ అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 16, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన హుజూర్ నగర్ పట్టణం లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. హుజూర్ నగర్ ఎస్సై జి. ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన కంటు అరవింద్ (28) పట్టణంలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. ఈనెల 15 న రాత్రి 11 గంటల సమయం లో మృతుడు మున్సి పాలిటీ పరిధిలోని మాధవ రా యిని గూడెం లో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని వాటిని చూసేందుకు ఏపీ 24 టి సి 1781 నెంబర్ గల ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా రహదారి మార్గమధ్యలో పార్థసారథి ట్రాన్స్ పోర్ట్ ఆఫీస్ వద్ద ముందు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ను తప్పించ బోయి ప్రమాదవశాత్తు రోడ్ డివైడర్ ఆటో గుద్దుకొని తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. మృతుని తండ్రి కంటు హను మంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### ఎస్సై ప్రవీణ్ కుమార్




**మునగాల జనవరి 16 ప్రభాతవార్త** మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా గణపవరం క్రాస్ రోడ్ లో వాహనదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి హెల్మెట్ కలిగి ఉండటంతో పాటు వాహన సంబంధించిన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు భద్రత నియమాలకు అనుగుణంగా మెలగాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి సిబ్బంది శివ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువకులకు క్రికెట్ కిట్టు అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 16:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల, పెద్దవూర మండలాల్లోని చింతగూడెం, శిరసనగండ్ల గ్రామ యువకులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి క్రీడాకారులకు క్రికెట్ కిట్టును గురు వారం అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు శారీరకంగా,మానసికంగా నూతనోత్సాహాన్ని కలిగిస్తాయనీ తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, జినకల యాదయ్య, సాయి, కోటేష్ యాదవ్, గణేష్, శివ, శ్రావణ్, మణి, మనోహర్, శ్రీకాంత్,రాజు, సతీష్, మోహన్, రవీందర్, కోటేష్, తరుణ్, వేణు, శివాజి, నితీష్, శివ, గణేష్ , పురుషోత్తం, నాగరాజు, కళ్యాణ్, సలీం, శివ, గణేష్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేర నియంత్రణలో నిఘా నేత్రాల కీలకం

డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**మునగాల జనవరి 16 ప్రభాతవార్త** నేర నియంత్రణలో నిఘా నేత్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కోదాడ డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ శివారులో జాతీయ రహదారి 65కి ప్రక్కన ఉన్న శ్రీకృష్ణ హోమ్స్ కాలనీ నందు కాలనీ వాసులు2 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన14 సీసీ కెమెరాలను ఆయన ప్రారం భించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో దోపిడీలు దొంగతనాలు హత్యలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు నేరనియంత్రణ చేసేందుకు నేరస్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాల ముందు వ్యాపార సంస్థల ముందు కాలనీలో తమ రక్షణ కోసం తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో జనసందోహం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని సూచించారు, శ్రీకృష్ణ హోమ్స్ నందు నేరాల నియంత్రణ కోసం కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు



ముందుకు రావడం పట్ల వారిని ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ సాగర్ఎడమ కాలువ కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, శ్రీకృష్ణ హోమ్స్ కాలనీ అధ్యక్షుడు విలాస కవి రమేష్ రాజ్,కాలనీ కమిటీ సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు, సత్తార్ రాయపి రెడ్డి, శ్రీరామ్ భాస్కర్, గోపతి ఉపేందర్, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

*నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త*



స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన గంజాయి డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ సీఐ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, గంజాయి అలవాటుపడి ఎంతోమంది తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారని, డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, పోలీస్ డిపార్ట్మెంట్ సహకరించాలని యువతను కోరారు. దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, తాత్కాలిక ఆనందం కోసమో, క్షణికమైన ఒత్తిడి నుంచి బయటపడేందుకో , లేదంటే స్నేహితుల ప్రభావం వల్లనో, స్టైల్ కోసమే కొందరు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. జీవితం చాలా విలువైనదని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వాములు కావాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా, వాడుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ డివైఎఫ్ఐ మండల కమిటీని ప్రత్యేకంగా అబి నందించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ యువత నిర్ణిత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. గంజాయి కి బానిసలుగా మారవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మి ఎల్లయ్య , అంజి, అభిమన్యుడు, నరసయ్య, ఆంజనేయులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ పరిశీలించిన జెడ్పి సీఈవో

*అనంతగిరి జనవరి 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ తప్పొప్పులు దొర్లకుండా క్షేత్రస్థాయిలో సూపర్ చెక్ కార్య క్రమానికి శ్రీకారం చుట్టిది దీనిలో భాగంగా గురువారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నిర్వహిస్తున్న సూపర్ చెక్ కార్యక్రమాన్ని జెడ్పి సీఈవో అప్పారావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ఎంపికను వేగవంతం చేసిందని ఇందులో భాగంగానే సూపర్ చెక్ ద్వారా లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగకుండా కార్యదర్శి ద్వారా నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుదారుల వివరాలు మాత్రమే యాప్లో నమోదయ్యాయా, దరఖాస్తు చేయని వారిని నమోదు చేశారా,దరఖాస్తుదారులు ప్రస్తుతం ఉంటున్న ఇళ్లు ఏ విధంగా ఉన్నాయి.ఎక్కడ ఉంటున్నారు.సొంతిల్లా,అద్దెకు ఉంటున్నారా అనే అంశాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్



చెక్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. సూపర్ చెక్ ద్వారా వాస్తవానికి విరుద్ధంగా యాప్లో నిక్షిప్తమై ఉంటే వాటిని తీసేస్తున్నారని అన్నారు.గ్రామ వార్డుల్లో సర్వే చేపట్టిన వాటిల్లో 5 శాతం ఇళ్ల వివరాలను ప్రభుత్వం మండలాల్లోని ఎంపీడీవో కు లాగిన్ పంపించిందనీ దాని ప్రకారం ప్రత్యేక సిబ్బంది సూపర్ చెక్ పేరుతో వివరాలు తీసుకుంటున్నామన్నారు.దీంతో అర్హులకు మాత్రమే ఇళ్లు లభించే అవకాశం ఉందనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సుష్మా, మండల స్పెషల్ ఆఫీసర్పాల్గొన్నారు.

## సాగు చేయని భూములపై సర్వే

*నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త*



నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు చేయని భూములను సర్వే చేశారు. ఈ సర్వే ను మండల స్పెషల్ ఆఫీసర్,డీఎఫ్ఓ సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు.సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మండలంలో ఏర్పాటు చేసిన బృందాలు సర్వే ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే గ్రామ సభలో జాబితాలను ప్రకటిస్తారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏవో దేవప్రసాద్, ఎంపీ ఓ విజయలక్ష్మి, ఏపీఎం రామలక్ష్మి, ఏఈవోలు అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు....

**కోదాడ, జనవరి 16, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో వాహన దారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తా మన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. రోడ్డు భద్రత మాసో త్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.







## సర్వేను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

*మునగాల జనవరి 16 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా సర్వే ప్రక్రియను మండల పరిధిలోని మాధవరం లో అదనపు కలెక్టర్ రాంబాబు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ నిబంధన మేరకు సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరగకుండా సర్వే 20వ తారీకు లోగా అన్ని 11 రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేయాలన్నారు. 21 నుండి 24 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ను అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించి, తుది జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష తహసీల్దార్ వలిగొండ. ఆంజనేయుల్లు రమేష్ లీతివీ రాజు, తినివీ భవాని, నాగు, రమ్య, రేష్మ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వేగం పుంజుకొని ఎల్ ఆర్ ఎస్ పక్రియ



**కోదాడ, జనవరి 16, ప్రభాతవార్త:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధికారన మందకొండిగా సాగుతున్నది. కోదాడ పట్టణం లో నాడు పెద్ద సంఖ్యలో వ్యవసాయం భూము లను నిబంధనలకు విరుద్ధంగా వేలాది ప్లాట్లను ఏర్పాటు చేసి పలువురికి విక్రయించిన్నారు. ప్లాట్ల కొనుగోలుదారులు నిర్మాణాల అనుమతులకు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. నాడు మేజర్ గ్రామ పంచాయితీ గ వున్నా కోదాడ అనంతరం మునిసిపలిటీ గా మారినప్పటికి ఈ తరహా విక్రయలు కొనసాగాయి. దీనితో నిర్మాణాలకు బ్యాంకు వారు ఋణసదుపాయం నిరా కరించటంతో ఇబ్బందులు ఎద్దుర్కొన్నారు. ప్రభుత్వం సదరు ప్లాట్ల క్రమబద్దీకరణకు అనుమతులు ఇవ్వటం తొ 16480 దరఖాస్తు లు నమోదు చేసుకున్నారు. వీరిలో 4852 దరఖాస్తుదారులు తమ ప్లాట్ల ను ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారు. వీరిలో 476 మంది మాత్రమే నిర్దుష్ట నగదును చెల్లించి క్రమంబడికరించుకున్నారు.దీనితో కోదాడ మున్సిపాలిటీ కి 2కోట్ల 44లక్షల ఆదాయ వచ్చింది. మిగిలిన దరఖాస్తులను పరిస్కారచినట్లు ఐతే భారీ మొత్తం వచే అవకాశాలు వున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు పట్టణవాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ అధికారులు తగిన విధంగా స్పందించి మునిసిపలిటీ కి అదనపు నిధులు సమాకూర్చిలని పలువురు కోరుతున్నారు.

## అన్నదాశ్రమానికి లక్ష విరాళం.

**కోదాడ జనవరి 16ప్రభాతవార్త** కోదాడ లోని శనగలరాధ కృష్ణ మానసిక దివ్యాంగుల అన్నదాస్రమానికి పట్టణానికి చెందిన వీరపల్లి వెం కటేశ్వ రావు రు లక్ష రూపాయల విరాళం అందచేశారు. వెంకటేశ్వర్లు సతీమణి రుక్మిణి గృపాకర్ధం నిర్యకులు జగన్మోహన్ రావు కు అందిచారు. అమెరికా లో స్థిరపడిన వారి కుమారుడు వెంకటేశ్వర్లు దంపతులు స్వాదేశాని వచ్చినా సందర్భంగా వీరలాన్ని అందచేసిన్నట్లు వెంకటసుబ్బారావు తెలిపారు.

## షన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా గ్రామసభల ద్వారానే ఎంపిక చేయడం జరుగుతుంది

### అదనపు కలెక్టర్ గంగాధర్

*వలిగొండ జనవరి 16 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, అనంతరం మండలంలోని కంచనపల్లి ఆవాస గ్రామం ఏడుమెట్ల బాయి వద్ద రైతు భరోసా కల్పించే భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతున్నందున ఎవరు దిగులు చెందవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. లబ్ధిదారుల ఎంపిక కూడా గ్రామసభల ద్వారానే చేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఇల్లులేని వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ సంవత్సరం 3500 మంది కి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఇండ్లు రానివారు నిరాశ పడవద్దని



సూచించారు. రైతు భరోసా మాత్రం వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములను ఎంపిక చేసి సాగు చేసిన భూములకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసి రైతు భరోసా కల్పిస్తారని అన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమిలో వెంచర్లు, మైనింగ్ కు సంబంధించిన, పరిశ్రమలు నెలకొల్పిన భూములకు రైతు భరోసా కల్పించబడదని అన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమిలో బండరాళ్లు గుట్టలు ఉన్నట్లయితే రైతు భరోసా రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ జగన్నాధ రావు, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలి

*బీబీనగర్ జనవరి 16, ప్రభాతవార్త:*

ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వెరిఫికేషన్ టీంలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీరారెడ్డి రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు ఆదాయం వంటి వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద భూభారతి పోర్టర్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని



అన్నారు. గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రెవెన్యూ రికార్డులో క్రోడీకరించిన వాటితోపాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. యోగ్యం కానీ భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భాగిర్తిపేటలో నాలుగు పథకాల అమలు సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్

*రేగొండ, జనవరి 16 ప్రభాతవార్త :*

ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాల సర్వేను భాగిర్తిపేట గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ఎంపీడీవో వెంకటేశ్వరావు తో కలిసి పరిశీలించారు. గురువారం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నాలుగు పథకాల సర్వేను భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో డోర్ టు డోర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతు భరోసా మరియు రేషన్ కార్డులకు సంబంధించిన వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే రైతు భరోసా పథకం లో భాగంగా సేద్యం కు పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నామని, నాలా కన్వర్షన్ ,గుట్టలు, సేద్యంకు వీలు కాని భూములను పరిగణనలోకి తీసుకోకపోవడం లేదని తెలిపారు. అలాగే ప్రజా పాలన దరఖాస్తులో ఎవరైతే రేషన్ కార్డుల కోసం టిక్ పెట్టుకొన్నారో వారి లిస్ట్ ఫైనల్ అయిందని ఫైనల్ లిస్ట్ లో వున్న వారి ఇంటి ఇంటి కి వెళ్లి వారి యొక్క ఆర్థిక స్థితిని అంచనా వేసి ఫైనల్ చేస్తామని తెలిపారు.గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు ఈ నెల 20 వ తేది లోపు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయి విచారణ

*మహాముత్తారం / కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదన కలెక్టర్ అశోక్ కుమార్ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, మహాముత్తారం గ్రామ పంచాయతీలలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలు, మరియు మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలనలో పథకాల



అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, మరియు అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

*భువనగిరి రూరల్ జనవరి 16 ప్రభాతవార్త :*

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం తడి చెత్త, పొడి చెత్త బుట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిధులతో జెడ్పి సీఈఓ శోభారాణి, డిఆర్ డిఓ నాగి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామ పరిశుభ్రత కోసం సుమారు700 తడి, పొడి చెత్త బుట్టల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామమాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిది

*రామన్నపేట జనవరి 16 ప్రభాతవార్త:*



నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తున్నదని దుబ్బాక మాజీ ఎంపీటీసీ మదూరి జ్యోతి అన్నారు. గ్రామంలోని సామ మనీష్ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న మంజూరైన 60వేల రూపాయల చెక్కును లబ్దిదారునికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనాభరెడ్డి, ధనంజయ, గ్యార కిష్ణ, గట్టు బల్లఅంజయ్య, ఇట్టే రాంరెడ్డి, పిల్లి సంజీవ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి లైట్లు అందజేసిన మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్

*బీబీనగర్ జనవరి 16, ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామానికి మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ గురువారం 15 ఎల్ఈడి లైట్లు అందజేశారు. గ్రామ పరిధిలోని బంధం నుండి గ్రామానికి వచ్చే దారిలో చీకటిగా ఉండటంతో విషయం తెలుసుకున్న సుధాకర్ గౌడ్ వెంటనే గ్రామపంచాయతీకి ఎల్ఈడీ లైట్లు అందజేసినట్లు మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా బొర్ర సంతోష రమేష్ మాట్లాడుతూ గ్రామానికి కావలసిన మోలిక సదుపాయాలు తెలుసుకొని ఎప్పటికప్పుడు కల్పిస్తున్న మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఎస్సీ కాలనీకి 20 ఎల్ఈడి లైట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది సత్యనారాయణ, చినాల ఐలయ్య, యర్కల సత్యనారాయణ, తిప్పర బోయిన ఐలయ్య, కోట్ల పేంటేష్, గాడి శ్రీనివాస్, కోటి శ్రీనివాసరావు, రౌతు శ్రీకాంత్, రౌతు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

*వలిగొండ జనవరి 16 ప్రభాతవార్త:*

పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థికంగా బలపడ వచ్చునని నేషనల్ మిట్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్త డాక్టర్ బసువరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అరూరు గ్రామపంచాయతీ ఆవరణలో పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం



పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపిక కాబడిన వందమంది ఎస్సీ మహిళలకు రెండు వారాల వయసు కలిగిన 20 కోడి పిల్లలను, నీటి తొట్లు, దాన తొట్లు, 20 కేజీల దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటి ద్వారా వచ్చే గుడ్లను ఆహారంగా తీసుకొని మిగిలిన వాటిని అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డీ లు డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్.శ్రీనివాస్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి

..డివైఎఫ్ఐ

మునుగోడు,జనవరి16,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగమైన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని,2 లక్షల ఉద్యోగాలు భర్తీ,నిరుద్యోగ భృతి రూ.4వేలు,వడ్డీ లేని రుణాలు తక్షణమే అందించాలని డి వైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అయితగోని విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడోత్స వాల బహుమతుల ప్రధానోత్స సభ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైవారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు.ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలు ఇచ్చి మాట తప్పిందన్నారు.గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి క్రీడా ప్రాంగణ మైదానాలను పట్టించుకోకుండా వదిలేసిందని,ఈ ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరిస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలనన్నింటినీ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,పగిళ్ల మధు,కట్ట ఆంజనేయులు,వనం సంపత్,కుక్కల బాలస్వామి,బొందు అనిల్,ఎనుగుల మచ్చేందర్,బొందు ముత్యాలు,చేకూరి ప్రేమ్ సాగర్,బొందు శివ,జిల్లపల్లి శివ,గొస్కొండ శ్రీకాంత్,బొందు శ్రీను,చేకూరి అరుణ్‌సాగర్,కుక్కల కార్తీక్,కుక్కల మహేష్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేసిన ...భూతరాజు దశరథ

చండూరు,జనవరి16,(ప్రభాతవార్త):



చండూరు మున్సి పాలిటీలో గల 8వ వార్డులో తుమ్మడగోని మారయ్య గుండెపోటుతో మృతి చెందారు.అతని పార్థీవ దేహానికి నివాళులర్పించి ,వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు దశరథ అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పన్నాల లింగయ్య,నంగేపు శ్రీనివాసులు,కారింగు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక సమాజానికి మరిన్ని సేవలు అందించాలి

..ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,జనవరి16,ప్రభాతవార్త:** ప్రజలకు,ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తూ నిజాలను నిర్భయం గా వెలికి తీస్తూ వార్త పత్రిక సమాజానికి మరిన్ని సేవలు అందించాలని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో జాతీయ దినపత్రిక వార్త 2025 నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేరుకు పోతున్న సమస్యలను పత్రికల ద్వారా ప్రపంచానికి అద్దంపట్టేవిదంగా వెలికి తీస్తూ సమస్యలను పరిష్కరించడం కోసం వార్త దినపత్రిక ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి పని చేసే పత్రికలకు సమాజం ఎప్పుడూ గౌరవం లభిస్తుందన్నారు.అక్షరమే ఆయుధంగా మలిచి నిజాలను నిర్భయంగా వెలికి తీస్తూ ప్రజా సస్యలపై సమరం చేస్తున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి ,పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వార్త

...ఎమ్మార్వో రవికాంత్ శర్మ

చింతపల్లి,జనవరి16,(ప్రభాతవార్త):




ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ నిజాయితీ వార్తలకు నిలువుటద్దంగా వార్త దినపత్రిక పని చేస్తుందని చింతపల్లి ఎమ్మార్వో రవికాంత్‌శర్మ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవికాంత్ శర్మ,మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి జాతీయ దినపత్రిక వార్త నూతన సంవత్సరక్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సమాచారం అందిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వార్త దినపత్రిక చేస్తున్న కృషిని కొని యాడారు. వారివెంట ఆర్ఐ సుజాత ,రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

## స్వామి మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త** నార్కట్పల్లి మండలంలోని బ్రాహ్మణ వెళ్ళంల గ్రామానికి చెందిన మాగి స్వామి రాత్రి గుండ్రంపల్లి వద్ద యాక్సిడెంట్లో మృతి చెందారు.ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన జంట గ్రామాల ఆటల పోటీలు

మర్రిగూడ,జనవరి16,(ప్రభాతవార్త):



మేటి చందాపురం గ్రామాలలో మండలస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిసాయి.ఇందుర్తి గ్రామానికి చెందిన గ్రామ పెద్ద ,బహుమతుల దాత కుంభం సురేందర్‌రెడ్డి చేతులమీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ప్రథమ బహుమతి మేటి చందాపురం కెప్టెన్ సునీల్‌కు రూ.4,020చెక్కును,రెండవ బహుమతి నామాపురం కెప్టెన్ కంచకట్ల రాజుకు రూ.2020 చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,మాజీ ఎంపిటిసి ఊరుపక్క నగేష్,అశోక్ గౌడ్, యాదగిరిగౌడ్,రవి,అనంతల వెంకటేష్‌గౌడ్,యాదగిరి గౌడ్,ఏర్కొండ అబ్బయ్య, నాగమణి నరసింహ,జంగిలి రవి,రాందాస్ శ్రీనివాస్,మేతరి యాదయ్య,వెంకటేష్,హుస్సేన్, నవీన్, గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సర్వేలో "ఆ" నాలుగు గ్రామాలు

మర్రిగూడ,జనవరి16,(ప్రభాతవార్త):



రైతు భరోసాలో భాగంగా అధికారులు మండలంలోని నాలుగు గ్రామాలలో గురువారం సర్వే నిర్వహించారు.శివన్నగూడెం,ఎరుగండ్ల పల్లి,లెంకలపల్లి,మర్రిగూడ గ్రామాల్లో రెవెన్యూ,వ్యవసాయ అధికారులు సంబందిత రైతుల రైతుల భూముల వివరాలను సేకరించారు.వ్యవసాయ యోగ్యమైన భూములకు సంబందించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేకూర్చే విదంగా ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే ఈ నెల 16నుండి 20 వరకు చేయనున్నట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,మర్రిగూడ ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రావు,తహసీల్దార్ బి.శ్రీనివాస్,సంబందిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ప్రారంభించిన .డా.కోడి శ్రీనివాసులు

చండూరు,జనవరి16,(ప్రభాతవార్త):



చండూరు మున్సి పాలిటీలో గురువారం అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషదాయ కమని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ మద్దెల లఖన్,ఆశ కిరణ్‌లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్సపై నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతో ఈ క్లినిక్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ క్లినిక్ నందు వెన్నునొప్పి,మెడ నొప్పి,చర్మ వ్యాధులు, మధుమేహ వ్యాధులకు చికిత్స పంచకర్మ ప్రక్రియ ద్వారా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య, కర్నాటి లక్ష్మయ్య,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి

**చింతపల్లి,జనవరి16,ప్రభాతవార్త:** చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి తనకు దొరికిన హ్యాండ్‌బ్యాగును పోగొట్టుకున్నవారికి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.చింతపల్లి వ.మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరితన కారులో హైదరాబాద్ వెళుతుండగా,వింజమూరు ఎక్స్ రోడ్డు వద్ద ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ రోడ్డుపై పడి ఉండటంతో తన డ్రైవర్ గమనించి కారుని ఆపి బ్యాగ్‌ని తీసి చూడగా, అందులో రూ.23వేలు నగదు,సుమారు 5 గ్రాముల బంగారు వస్తువు,సెల్‌ఫోన్ వీటితోపాటు ఆధార్ కార్డు ఉండటంతో దాని ఆధారంగా ఈ వస్తువులు డిండి మండలానికి చెందిన రామావత్ రోజా అనే మహిళవి అని గుర్తించి మండలానికి చెందని తన స్నేహితుడు,కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్‌రావుకు తెలియపరచగా, సమాచారం అందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ భీనవోని యాదయ్య చేతులమీదుగా అందించి తన మానవత్వం చాటుకున్నారు.



# సమన్వయంతో పని చేయండి

**ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేయాలి**

**– కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎమ్మెల్యే వేముల**







**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న మహిమాన్వితమైన చెర్వుగట్టు పుణ్యక్షేత్రంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి భక్తులకు మెరుగైన సేవలను అందించి విజయవంతం చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.గురువారం చెర్వుగట్టులో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే వేముల వీరేశంల తో కలిసి పాల్గొని మాట్లాడారు.వచ్చే నెల 2నుండి ప్రారంభం కానున్న చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలపై కలెక్టర్, ఎమ్మెల్యేలు వివిధ అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరాలలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల అనుభవాలతో ఈ సారి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించాలని అన్నారు.వైద్య, రవాణా, నీటి పారుదల, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌళిక వసతులను ఒకరినొకరి సంప్రదించి తగిన చర్యలు చేపట్టి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. లక్షలాదిగా తరలి వచ్చే భక్తుల భద్రతపై కూడా పోలీసులు గట్టి నిఘా ఏఆర్పటు చేయాలని అన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చూడాలని సూచిం చారు. వైద్య ఆరోగ్యశాఖ, రవాణా సదు పాయాలు, మంచి నీరు వంటి అన్ని సదు పాయాల కల్పనకు అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా కృషి చేయాలని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభ మవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటి కప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి. రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని , అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.చెరువుగట్టు పైకి వచ్చే పంచాయితీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచు కోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరపు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతరకుముందు ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి, ఆలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి,నేతగాని కృష్ణ, రేగట్టె నవీన్ రెడ్డి, రమేష్ ,నర్సిరెడ్డి, జెరిపోతుల భరత్ జిల్లా అధికారులు ,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయంతం చేయాలి

**: నూనె వెంకట్ స్వామి**

**చిట్యాల, జనవరి 16 ప్రభాతవార్త** జనాభాలో మేమెంతో అధికారం మాకంత“, అనే నినాదంతో మార్చి 15న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో లక్ష మందితో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి.ఎల్.ఎఫ్. రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకట్ స్వామి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన పిఆర్పిఎస్ నాయకత్వ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పిఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిల్ల యాదయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బర్రె సంజీవ, మోటే కిష్టయ్య కురుమ, దొండ నరసింహ యాదవ్, దొండ లింగస్వామి యాదవ్, పెరిక లింగస్వామి, బొందు కృష్ణయ్య యాదవ్, మేడి గణేష్, మేడి నరసింహ, మామిడి శంకర్, మల్లెబోయిన సత్తయ్య యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, బుర్ర యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 16** నకిరేకల్ పట్టణంలోని అయ్యప్ప దీక్ష మాలాదారులు బేస్తవారం శబరి మల యాత్రకు బయలుదేరి వెళ్లారు 41 రోజులు దీక్ష కాలం ముగించుకొని స్థానిక శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి గురు స్వాముల చే ఇరుముడి కట్టుకున్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపిశెట్టి గిరి స్వామి వీరస్వామి కొండ పాండు స్వామి కోటగిరి రవి స్వామి కందుకూరి ధనేశ్వర్ స్వామి కొండ సైదులు స్వామి ఆరాల వెంకటేశ్వర స్వామి శి గ శీను స్వామి గంధ మల్ల లక్ష్మీనారాయణ స్వామి అరవింద స్వామి బె తు ప్రవీణ్ స్వామి లక్ష్మీకాంత్ స్వామి జగదీశ్ స్వామి రావిరాలమల్లయ్య స్వామి సంజీవరెడ్డి స్వామి స్వాములు బయలుదేరారు

## అవినీతి అధికారులతో ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారు

**కలెక్టరుకు ఫిర్యాదు చేసిన నాయకులు**



**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త** అడుగడుగునా అవినీతి నిండిన అధికారులతో తెలంగాణ వ్యాప్తంగా ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోవాలను ఏ విధంగా నిర్వహిస్తారని కలెక్టర్‌ను ప్రశ్నించారు బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ.నల్లగొండ జిల్లా చెరువుగట్టు లోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం గురించి గత రెండు సంవత్సరాల క్రితంనుండి 12 అంశాల పైన దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్గొండ జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయడం జరిగింది.. దానికి గాను కమిషనర్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావులు పదిమంది బృందం తోటి ఇక్కడ ఎంక్వయిరీ కమిటీ వేయడం, ఆ కమిటీ మూడు రోజులు చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్దనే ఉండి అన్ని విధాల ఎంక్వైరీలు చేసి 19 పేజీల రిపోర్టును కమిషనర్ కార్యాలయానికి అందజేశారని, ఈ రిపోర్టులో ఇచ్చిన 12 అంశాల లలో 11 అంశాలు నిజంగా అధికారులు తప్పు చేశారని అవినీతి జరిగిందని తేలింది.. కానీ కమిషనర్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఎందుకని ఆయన ప్రశ్నించారు.గురువారం చెర్వుగట్టులో ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశానికి వచ్చిన ఆమెను కలిసిన నాయకులు వినతి పత్రాన్ని అందించి మాట్లాడుతూ ఈ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని ,గతంలో ప్రభుత్వం మారిన తర్వాత మంత్రికి, కమిషనర్‌లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినా కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టే బ్రహ్మోత్సవాలు సందర్భంగా చెరువుగట్టులో జరుగుతున్న రివ్యూ మీటింగ్‌కు హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించి ఇప్పటికైనా ఈ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడిన టువంటి ఉద్యోగులను ఇక్కడ నుంచి ట్రాన్స్ఫర్ చేసి చర్యలు తీసుకోవాలని, చెరువు గట్టు దేవాలయాన్ని అవినీతి అక్రమాల నుండి కాపాడాలని అన్ని సౌకర్యాలు సామాన్య భక్తులకు కూడా అందేలా చూడాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శివకుమార్, సాయి కుమార్, కొమ్ము సాయి తదితరులు పాల్గొన్నారు....

# చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 16** గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవంతో ప్రారంభ మవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల వారీగా సమీక్షిస్తూ...... రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి. రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా



పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని, అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్స వాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని



ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారు లను ఆమె ఆదేశించారు. బ్రహ్మోత్స వాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరపు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మంచి వక్త అయితే నాయకునిగా ఎదిగేందుకు అవకాశం

**నల్గొండ ప్రభాతవార్త జనవరి 16** యువజన కాంగ్రెస్ లో మంచి వక్త అయితే కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్5 కి సంబంధించిన పోస్టర్లను గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇప్పుడున్న మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు చాలామంది మొదట యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని పేర్కొన్నారు. పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం యువతకు రాజకీయం, సామాజిక సమస్యలు, దేశ అభివృద్ధిపై చర్చించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువజన కాంగ్రెస్ దేశంలోని యువతను సంఘటితం చేస్తుందని అన్నారు. యంగ్ ఇండియా కే బోల్ యువత ఆశయాలను ప్రతిబింబించే ఒక ప్లాట్ ఫారంగా పనిచేస్తూ సమాజంపై సానుకూల ప్రభావం చూపిస్తుందన్నారు. నాయకునిగా ఎదిగేందుకు ఇది ఒక వేదికగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తిరుగుడు రవి యాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠ స్వామి , వల్కి దిలీప్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్, నకిరేకల్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, నాగార్జునసాగర్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎండి అజారుద్దీన్, మంచికంటి సిద్ధార్థ, కట్టంగూరు ఆనంద్, దాసరి విజయ్, ఆవుల నందిని శ్రీనివాస్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## నల్లగొండ వార్త

# కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) ను సకాలంలో చెల్లించాలి

### చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 16** గురువారం తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో 2024 25 ఖరీఫ్ ,రబీ సీఎంఆర్ పై సమీక్షించారు. రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలని చెప్పారు. మిల్లర్లకు రబీలో 3 లక్షల 26 వేల 99 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగిందని, ఇందుకుగాను మిల్లర్లు 2 లక్షల 21 వేల 747 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 లక్షల 1892 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారని, తక్కిన 19856 మెట్రిక్ టన్నులను ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదేశించారు .జిల్లాలో రబి సి ఎం ఆర్ మొత్తం 91 శాతాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు. 202425 ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు అందరూ నిర్దేశించిన సమయంలో గా చెల్లించాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ చెల్లింపులో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు ,తదితరులు హాజరయ్యారు.

# నాగార్జునసాగర్ ను సందర్శించిన కైట్ ఫ్లయర్స్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 16*



నాగార్జునసాగర్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను గురువారం నాడు పలు దేశాలకు చెందిన కైట్ ఫ్లయర్స్ సందర్శించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము అంతర్జాతీయ పతంగుల పండుగను (కైట్ ఫెస్టివల్) హైదరాబాదులో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఫెస్టివల్ కు భారత దేశంలోని 14 రాష్ట్రాల నుంచే కాక ప్రపంచవ్యాప్తంగా జపాన్ ,థాయిలాండ్ ,మలేషియా, ఇండోనేషియా ,కంబోడియా ,వియత్నం ,శ్రీలంక ,పోలాండ్ ,కెనడా ,సింగపూర్ ,ఫ్రాన్స్ ,ఉక్రెయిన్ సుమారు 20 దేశాల నుండి కైట్ ఫ్లయర్స్ పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్న వారు గురువారం తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ను సందర్శించారు. ముందుగా బుద్ధ వనం చేరుకున్న ఈ బృందం బుద్ధవనంలోని మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరం, బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,స్తూప వనాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన్ ,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర లు ఘనంగా స్వాగతం పలికారు . ఈ బృందానికి మహా స్తూపం సమావేశ మందిరంలో బుద్ధ వనం గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను సందర్శించారు. వీరితోపాటు టూరిజం అధికారులు లోకేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఆదానీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం రాష్ట్ర వ్యాప్త పోరాటం చేస్తుంది

## రాష్ట్ర ముఖ్యమంత్రి సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

*రామన్నపేట, జనవరి 16 ప్రభాతవార్త*

ఆదాని అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆదాని యాజమాన్యం తట్టా, బుట్టా సదురుకొని వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆదాని సంస్థ ఏర్పాటు చేయతలపెట్టే అంబూజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక మండల నాయకత్వంతో కలసి గురువారం భారీ బైక్ ర్యాలీగా వెళ్లి పరిశీలన చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశాన్ని దోచుకు తింటున్న ఆదాని సంస్థ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజల జీవన వ్యవస్థ అస్థవ్యస్తంగా మారుతుందని,ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వ్యతిరేకించి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ రద్దు చేయడంలో ప్రభుత్వం ఎందుకు చోద్యం చేస్తుందో ప్రజల ముందు తెలియజేయాలని నిలదీశారు. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులు, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని, ప్రజలకు హాని చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం సహించబోదని హెచ్చరించారు.ఈ సమస్యపై రాష్ట్ర



ముఖ్యమంత్రి స్పందించాలని రామన్నపేటను మరో లగచర్లగా మార్చొద్దని అన్నారు. అనంతరం సిపిఎం కార్యకర్తలతో కలసి పరిశ్రమను వ్యతిరేకిస్తూ బారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్,పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, నీల ఐలయ్య, పులి బిక్షం, ఆమనగంటి నాగేష్, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జనవరి 16 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు గురువారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు

*తుంగతుర్తి.జనవరి 17. ప్రభాతవార్త*

ప్రస్తుత సమాజంలో పురుషులతోపాటు మహిళలకు సమాన హక్కు ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకుఎస్సీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు స్థానిక శాసనసభ్యులు మందుల సామిల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్లు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు మహిళలలో విద్యార్థులు ధైర్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు దృష్టి పెట్టాలని తెలిపారు ఇంద్రధనస్సు సప్తవరణాలతో ఆకాశానికి అందాన్ని తెస్తుందని. మహిళలు అంతే సృజనాత్మకతతో తమ కుటుంబాన్ని మారుస్తారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇల్లు లేని నిరుపేదలకు త్వరలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్



పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు అనంతరం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసి గ్రామ పంచాయతీలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు రికార్డులలో పూర్తిస్థాయి సమాచారం లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసి జిల్లాకలెక్టర్ తేజస్ నందన్ లాల్ ప వార్ కు ఫోను ద్వారా సమాచారం అందించి తక్షణమే దీనిపై పూర్తిస్థాయి విచారణ జలపారాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేష్ కుమార్. ఉమ్మడి నల్లగొండజిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. మండల పార్టీ అధ్యక్షుడుదొంగరి గోవర్ధన్. ఉప్పుల రాంబాబు. దాయం ఝాన్సీ రెడ్డి. ఎల్సోజు నరేష్. కాసర్ల గణేష్. కొమ్ము జోహార్. పొన్నాల సృజన్. అనూక్. కలకోట్ల మల్లేష్. బొంకూరి జలంధర్. బొంకూరు నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా గోదా రంగనాయక పవళింపు సేవ

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 16, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవా లయం లో గోదా రంగనాయక స్వాముల కళ్యాణ అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పవళింపు సేవా మహోత్సవం ఘనంగా భక్తుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆలపించిన అన్నమా చార్య కీర్తనలు, జోల లాలి పాటలు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఝాన్సీ రాణి దంపతులు, కార్యదర్శి సింగిరి కొండ కరుణాకర్, గోదా సేవా తరంగిణి అధ్యక్షురాలు శ్రీమతి గుండా సుశీలమ్మ, వైవి రామా రావు,అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

# గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

*ఆత్మకూరు(ఎం) జనవరి 17 ప్రభాతవార్త:*

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20వ తారీకు సోమవారం రోజు ఉదయం 10:30 గంటలకు జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని, వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు,కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ గీత కార్మికులను కోరారు.గురువారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోనీ కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బొలగాని జయరాములు, బీసు.చందర్ గౌడ్ లు మాట్లాడుతూ చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని, చేస్తున్న క్రమంలో జిల్లాలో అనేక ప్రమాదాలు జరిగి చాలామంది గీత కార్మికులు మృతి చెందారు, తీవ్రగాయాల పాలవడంతో వారికి జీవన ఉపాధి కూలిపోయి కుటుంబాలు దీన వ్యవస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వము కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పని చేస్తున్నామని చెప్పడం వరకే పరిమితం అవుతున్నారని గీత కార్మికుల ఓట్లను కొల్లగొడుతూ వారి సంక్షేమానికి కనీసం బాధ్యత తీసుకోవడం లేదని అన్నారు..జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న 17వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను ఒకే విడతగాపంపిణీ చేయాలని కోరారు.ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి కల్లుగీత కార్మికుల ఆవేదన తెలియజేయా లన ఉద్దేశంతో జరుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కల్లుగీత సంఘం నాయకులు, కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, మండల నాయకులు మల్లం సత్యనారాయణ గౌడ్, పరకాల చిన్న నారాయణ గౌడ్,ఆత్మకూర్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, డైరెక్టర్లు నాతి బాలరాజు గౌడ్,బూడిది నాగరాజు గౌడ్,సంఘం నాయకులు లోడి వెంకటయ్య గౌడ్ ,పరకాల వెంకటయ్య గౌడ్, రాగటి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.



# పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

*వలిగొండ జనవరి 16 ప్రభాతవార్త:*

పెరటి కోళ్ల పెంపకంతో మహి ళలు ఆర్థికంగా బలపడ వచ్చునని నేషనల్ మిట్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్త డాక్టర్ బసువరెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని అరూరు గ్రామపంచాయతీ ఆవరణలో పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపిక కాబడిన వందమంది ఎస్సీ మహిళలకు రెండు వారాల వయసు కలిగిన 20 కోడి పిల్లలను, నీటి తొట్లు, దాన తొట్లు, 20 కేజీల దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటి ద్వారా వచ్చే గుడ్లను ఆహారంగా తీసుకొని మిగిలిన వాటిని అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డీ లు డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్.శ్రీనివాస్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జనార్ధన్ శర్మసార్ సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ, జనవరి 16 (ప్రభాతవార్త)

దివంగత నందిభట్ల జనార్ధన్‌శర్మసార్ జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శర్మసార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ హమీద్ మాట్లాడుతూ తన మిత్రుడు సహచరుడు శర్మ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. టిపిసిసి నాయకులు వగిడి రామలింగయ్యయాదవ్ మాట్లాడుతూ విప్లవోద్యమంలో కలిసి పనిచేసిన కాలం నాటి నుండి జర్నలిజంలో సేవలు అందించిన చివరి రోజుల వరకు తనతో విడదీయరాని అనుబంధం ఉందని, తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూజర్నలిజాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి గొప్ప మానవతావాదిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి అస్లాం, నాగయ్య, నాజీమ్, చిట్యాల శ్రీనివాస్‌రావు, అన్నెబోయిన మట్టయ్య, గుండెపూరి వెంకన్న, అయూబ్, నరేందర్‌రెడ్డి, అశోక్, కందుల రాంప్రసాద్, జంగా లక్ష్మణ్‌యాదవ్, బొంగరాల మట్టయ్య, అల్లుబెల్లి వెంకట్, మంద సైదులు, అమరారపు తిరుమలేష్, ఎలక్ట్రానిక్ మీడియా మనోజ్, మహేష్, జయరాజ్, నాగరాజు, వేణుప్రసాద్, తెలంగాణఉద్యమ నాయకులు పోస్టల్ రామయ్య, అంబటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదకరంగా రోడ్డు..స్పందించిన కాంగ్రెస్‌నాయకులు

### -భీమారం-సూర్యాపేట రోడ్డుకు మరమ్మతులు

మిర్యాలగూడ, జనవరి 16 (ప్రభాతవార్త)



వేములపల్లి మండల పరిధిలోని భీమారం-సూర్యాపేట రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను గురువారం మొల్కపట్నం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు పాదూరి కిరణ్‌రెడ్డి అధ్వర్యంలో పూడ్చివేశారు. సంక్రాంతిపండుగ రోజు తన స్నేహితుడు పోరెడ్డి వెంకటరమణారెడ్డి రోడ్డుపై ఉన్న గుంతల వలన ప్రమాదం జరిగి మరణించడంతోస్పందించి రోడ్డుపై ప్రమాదకర ప్రాంతాలలో మట్టితో నింపి పూడ్చివేయించారు. శెట్టిపాలెం నుండి మొల్కపట్నం వరకు ఉన్నగుంతలను పూర్తిగా మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు కాంట్రాక్టర్ నిర్మాణ సమయంలో కొంతమేర చేయకుండా వదిలివేయడంతో గుంతలు పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై ప్రతి రోజుగుంతల వలన చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును పూర్తిగా తార్‌రోడ్డు వేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక నాగేందర్, బొమ్మగాని సురేష్, బొమ్మగాని వెంకటరమణ, నరేష్, సతీష్, యాదగిరి తదితరులుపాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

తిప్పర్తి.(ప్రభాతవార్త:




ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఎం పార్టీ ప్రజా గొంతుకగా ప్రజల పక్షాన పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న పాక లక్ష్మీనారాయణ అన్నారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరుగనున్న పార్టీ రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశంలో భాగంగా మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించి కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ ప్రజాసంపదనకు కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు నారా దత్తం చేస్తుందన్నారు. బిజెపి మతోన్మాద విధానాలపై ప్రజల సమీకరించి పోరాడుదా మన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శీను, మండల నాయకులు ఈదయ్య, జానకమ్మ, సోమయ్య, ఎస్ కె జానీ తదితరులున్నారు

## లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య

మాడుగులపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త



.కాంగ్రెస్ ప్రభుత్వం అంది ంచనున్న, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో, గ్రామ సభలలో పార్టీలకతీతంగా పారదర్శకంగా ఎంపిక చేయాలనీ, అధికారులు, నిజమైన లబ్ధిదారులను, నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూడాలని, (బిఆర్ఎస్ ) భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య. అధికారులను కోరారు.

## మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు దరఖాస్తు చేయాలి

జనవరి 16, (ప్రభాత వార్త :

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా లోని ఏడు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## యువ నాయకుడు పాల పరశురామ్ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి జనవరి 16 (ప్రభాతవార్త



నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన పాల పరశురామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొరివి శంకర్ పాల్గొని పాల పరశురామును శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. శుభాకాంక్షలు తెలి పిన వారిలో బందారు చందు, లింగాల ముత్తయ్య, పాలకూరి సైదులు, నాగరాజు, బుర్రి ఎల్లేష్,, చిరబోయిన మల్లేష్ యాదవ్, బొడిగె గిరి ప్రసాద్, రాజు, సిద్ధు, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ18,116 లు విరాళం

సత్తుపల్లి 16 ప్రభాత్ వార్త సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి 7వ వీధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నిర్మాణానికి జె.వి.ఆర్ ఓసిలో పనిచేస్తున్న ఆపరేటర్ తర్మణి రాంబాబు భార్య పద్మ కుమార్తెలు శివ హర్షిత అశ్విత రూ 18,116 లు ఆలయ కమిటీకి గురువారం అందజేశారు




## కుటుంబానికి పరామర్శ.

తిప్పర్తి.(ప్రభాతవార్త:



మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో మృతి చెందిన పుట్టల సైదమ్మ మృతదేహం వద్ద గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలు కుటుంబానికి తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి దిలీప్ రెడ్డి, నాదెండ్ల కృష్ణారెడ్డి, కొ ప్పు సోమయ్య, సింగం శంకర్, శ్రీను, పిచ్చయ్య, వినోద్, కోటేష్, మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

## మన ఊరు మన ఎమ్మెల్యే కార్యమాన్ని విజయవంతం చేయండి

### మండల అధ్యక్షులు గద్దం వేణుగోపాల్ రెడ్డి

:మాడుగులపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని, మండలంలో, 17 తారీకున శుక్రవారం ఉదయం ఏడున్నర గంటలకు, పాములపాడు నుండి ప్రారంభమై, సాయంత్రం ఆరున్నర గంటలకు కుక్కడం లో ముగుస్తున్నందని ,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హాజరువుతున్నందున, మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు గద్దం వేణుగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న ఆరు గ్యారంటీ లలో భాగమైన, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వంటి పథకాల ఎంపిక లో అధికారులు పారదర్శకంగా నిర్వహించి, నిజమైన లబ్ధిదారులను అర్హులుగా గుర్తించాలని కోరారు.

## మన ఊరు మన ఎమ్మెల్యే కార్యమాన్ని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్

మాడుగులపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని, మండలంలో, 17 తారీకున శుక్రవారం ఉదయం ఏడున్నర గంటలకు, పాములపాడు నుండి ప్రారంభమై, సాయంత్రం ఆరున్నర గంటలకు కుక్కడం లో ముగుస్తున్నందని ,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హాజరువుతున్నందున, మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఎక్కువగా యూత్ కాంగ్రెస్ భారీఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్.మండల యూత్ కాంగ్రెస్ కు పిలుపునిచ్చారు.

# ఫిబ్రవరి 2న విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

*నేరేడుచర్ల జనవరి 16 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 2న నేరేడుచర్ల మండల విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఎన్నిక కమిటి తెలిపారు, స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాలులో విశ్వబ్రాహ్మణ మండల సంఘం కమిటీ సమావేశాన్ని మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవులపల్లి శంకరాచారి అధ్యక్షతన నిర్వహించారు, నూతన పాలకవర్గం ఎన్నిక కోసం ఎన్నికల కమిటీ ని నియమించారు, ఎన్నికల కమిటీ సభ్యులుగాసురోజు సీతారాములు, కొత్తూరు వెంకటేశ్వర్లు ,ఆకారపు వెంకటేశ్వర్లు ,తుణికపాటి జగన్నాథ చారి ,ఉరిమిళ్ళ రామ్మూర్తి ,కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకలపల్లి శంకరాచారిలునియమితులైనారు , ఎన్నికరోజే నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు,ఈసమావేశంలోమట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, కార్పెంటర్స్ సరోజు



వెంకటేశ్వర్లు ,వజ్రాల లింగాచారి ,సురేందర్,వెంకన్న,స్వర్ణకార సంఘం సభ్యులు ఆకారపు అమృతాచారి, అశోక్ చారి ,దేవులపల్లి యాదయ్య చారి ,ఉరిమిళ్ళ రామ్మూర్తి ,విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఉద్దోజపోతులరాచారి, శ్రీనివాస్ చారి ,కరెంటు రామాచారి ,కటిక వెంకన్న, మట్టా చారి, ఉపేంద్ర చారి, శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా ఉండాలి

*హుజూర్ నగర్ రూరల్ , జనవరి16 , ప్రభాతవార్త*



: తెలంగాణా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని అమరవరం గ్రామం లో జరుగుతున్న సాగుచేయని భూముల సర్వే ని స్థానిక అదికారుల తో కలిసి అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి చేపట్టబోయే రైతు భరోసా లబ్దిదారులను గుర్తించడానికి క్షేత్రస్థాయి లో పర్యటించి సాగుకు యోగ్యం కానీ భూములని గుర్తించాలని వ్యవసాయాదికారులకు చెప్పారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే సంబందిత అధికారుల ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి భూ పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా నిర్ణయించాలని ఆదేశించారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, ఆర్డిఓ శ్రీనివాస్ లు , తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఏ డి ఏ రవి , ఏవో స్వర్ణ, ఏఈ వో పర్వీన్ , ఆర్ ఐ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూస్వామ్య వారసత్వాన్ని వదిలి వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోదుడు

*హుజూర్ నగర్ రూరల్ , జనవరి16 , ప్రభాతవార్త :*

భూస్వామ్య వారసత్వాన్ని వదిలి వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోదుడు కాకి లక్ష్మారెడ్డి అని విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రాయపూడి చిన్ని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాకి లక్ష్మారెడ్డి ఆరవ వర్ధంతి సంస్మరణ సభను గురువారం మండలంలోని అమర్ నగర్ లో నిర్వహించారు . ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ భూస్వామ్య వారసత్వాన్ని వదులుకుని బాల్యం నుండే పేదలకు భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాట బాటపట్టి కడదాకా పీడిత ప్రజల కోసం నిలబడి కలబడినాడని కొనియాడారు. నిర్బంధాలకు, జైలు జీవితాలకు భయపడకుండా నైజాం వ్యతిరేక పోరాటం నుండి విప్లవోద్యమం వరకు నిబద్ధత గా నిలబడి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు . కులవివక్ష తీవ్రంగా కొనసాగుతున్న కాలంలో బొప్పారం గ్రామంలో దళిత వాడల్ని ఊరిలోకి తీసుకొచ్చిన సామాజిక విప్లవ కారుడని కొనియాడారు. రాజకీయ కార్యాచరణ తో పాటు కుటుంబ వ్యక్తిగత వివాదాలను చాకచక్యంతో పరిష్కరించే వాడని అన్నారు. సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఆయన జీవితాచరణ




నుండిస్ఫూర్తి పొందవచ్చని అన్నారు. కాకి లాక్ష్మా రెడ్డి త్యాగాలను స్మరిస్తూ రచయిత యోచన రచించిన పాటలను అరుణోదయ విమలక్క గానం చేసిన రెండు గీతాలను ఈ సమావేశంలో విడుదల చేసారు. ప్రతి వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరనార్థం అందిస్తున్న పురస్కారాన్ని 1993 లో జరిగిన ఎన్కౌంటర్ మృతుడు దొబ్బల కాంతయ్య భార్య లతకు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కంబాల శ్రీనివాస్, జీవీఎల్, తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల వేదిక నియోజక వర్గ కన్వీనర్ మేకల నాగేశ్వర రావు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్ యు పూర్వ నాయకులు పందిరి నాగి రెడ్డి, హరికిషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గోదాదేవి అమ్మవారికి వెండి వస్తువుల బహూకరణ

*హుజూర్ నగర్ రూరల్, జనవరి16 , ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామములో కొలువై ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలోని దృవ గోదాదేవి అమ్మవారికి భక్తులు గురువారం వెండి వస్తువులను కానుకగా అందజేశారు. హైదరాబాద్ కు చెందిన మునగాల వెంకటేశ్వర్లు , రత్నకుమారి లు గోదా అమ్మవారికి రూ 17 వేలు విలువచేసిన 174 గ్రాముల వెండి కడియాలు , వెండి జడ ను కానుకగా అందజేశారు. కోరిన ఒర్కెలు తీర్చే కొంగు బంగారం గోదా అమ్మవారు అని వారు అన్నారు.



# కొబ్బరికాయలు అమ్ముకొనుటకు టెండర్ బహిరంగ వేలం

*మఠంపల్లి జనవరి 16 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఈనెల 18న టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్ మట్టపల్లి రావ్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు వేలంలో పాల్గొనదలచిన వారు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు మూడు లక్షలు కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనుటకు లక్ష రూపాయలు డిడిలను కార్యనిర్వాహణాధికారి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మట్టపల్లి వారి పేరు హుజూర్నగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ నందు చెల్లుబాటు అగునట్టుగా డీడీలు తీయాలని ఈనెల 18వ తేదీన దేవాలయ ప్రాంగణంలో రెండు గంటలకు బహిరంగ వేలం ఉంటుందని వారు తెలిపారు టెండర్ కం బహిరంగ వేలంలో పాట దక్కించుకున్న వారు సంవత్సరం పాటు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకుంటు అర్హత పొందుతారని వారు అన్నారు

## హుజూర్ నగర్ వార్త

# రైతు భరోసా సర్వే షురూ

*నేరేడుచర్ల, జనవరి 16 :*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీల లో బాగంగా రైతుభరోసా పథకంపై గురువారం మండలంలోని గ్రామాల్లో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు సర్వే ప్రారంభించారు. రైతు భరోసా పథకంలో భాగంగా ఎకరానికి రూ.12 వేల సాయం, వ్యవసాయ కూలీలకు ఆత్మీక భరోసా కింద రూ. 12వేలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో మొత్తం 12,256 మంది రైతులు ఉన్నారు. వీరికి సంబంధించిన వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములను గుర్తించడం కోసం మొత్తం 12 బృందాలు గ్రామాల్లో ఈనెల 20 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నారు. అనంతరం ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను ప్రకటించి అభ్యంతరాలను స్వీకరించినట్లు తాసిల్దార్ సురగి సైదులు పేర్కొన్నారు

# నేడు నేరేడుచర్లలో ఉచిత కంటి వైద్య శిభిరం

*నేరేడుచర్ల, జనవరి 16 ప్రభాతవార్త :*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 17 న శుక్రవారం



ఉదయం 900 గంటలకు స్థానిక మున్సిపాలిటీ రోడ్డులోని బెనర్జీ ఆసుపత్రిలోఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు. గురువారం ఉచిత కంటి వైద్య శిభిరం ప్లెక్సీని ప్రదర్శించిన సందర్భంగా మాట్లాడుతూ ఎవరికైన కంటికి సంబంధించిన లోపాలు ఉంటే వైద్య శిభిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటికి సంబంధించిన ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయనున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు నాగండ్ల శ్రీదర్ చిత్రం విశ్వనాథం, మూలగుండ్ల వెంకటరెడ్డి, బాదావత్ సైదా తదితరులు పాల్గొన్నారు

# లింగమంతుల దేవాలయం పాలకవర్గం ఎన్నిక

*హుజూర్ నగర్ రూరల్, జనవరి16 , ప్రభాతవార్త:*


మండలంలోని అమరవరం గ్రామంలో కొలువైఉన్న లింగమంతుల, గంగమ్మ, చౌడమ్మ , యలమంచలమ్మ, ఏచెర్ల ముత్యాలమ్మ దేవాలయాల పాలకవర్గ కమిటీ సభ్యులులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో చైర్మన్ గా మద్దుల క్రిష్ణ , వైస్ చైర్మన్ గా పిన్నిబోయిన రమేష్, కార్యదర్శి గా కలకుంట్ల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యలు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని , త్వరలో నిర్వ హించనున్న జాతరను అంగరంగా వైభవంగా నిర్వహిం చనుస్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో అమరవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి వీరనాగిరెడ్డి, మాజీ సర్పంచ్ గుర్వారెడ్డి , మాజీ ఏంపిటిసి సింగతల వెంకటరెడ్డి , కాకునూరి నర్శిరెడ్డి , ఉస్తెల సైదిరెడ్డి, పోలే గోపయ్య, ఇమ్మానీయులు బాబు , గ్రామ పెద్దలు, యాదవ సంఘం, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతు భరోసా కోసం గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 16*

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా కోసం మండలంలో నాలుగు టీములు రెండు బృందాలు విస్తృతంగా పరిశీలిస్తున్నారు మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి ,తహసిల్దార్ శాంతి లాల్ ,ఎంపీడీవో ఇందిర తెలిపారు వారు మండలంలోని గ్రామాలలో పాల్గొని గురువారం చామాపూర్, చందేపల్లి, వర్టూరు ,తేర్యాల లో పరిశీలించగా 85 మంది రైతులను గుర్తించి 18 06ఎకరాలను వ్యవసాయేతరల భూములుగా గుర్తించారు. అందులో ఇండ్లు ప్లాట్లు వ్యవసాయ పొలాలకు రహదారులు, గుట్టలు లాంటి భూములు కలవని ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమాదేవి ,సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్



,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణా రెడ్డి, సర్వేయర్ శివ కుమార్, ఏ ఈ ఓ శివాని తదితరులు పాల్గొన్నారు




## చర్చిలో వైభవంగా దివ్య బలిపూజ

*మెళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మెళ్లచెరువులోగల పురాతనమైన చర్చిలో 100 సంవత్సరాల వేడుకల కార్యక్రమాల్లో భాగంగా గురువారం దివ్య



బలిపూజ, ప్రార్ధనలు, దైవనామ స్మరణ, విశేష పూజలు వైభవంగా జరిగాయి. నల్లగొండ ప్రధాన చర్చి నుంచి వచ్చిన మేత్రాసులు కరణం తమన్‌కుమార్‌కు గుర్రపుబండితో, మేళతాళములతో, భజ న కోలాటములతో అపూర్వ సా ్వగతం పలికారు. తదుపరి తమన్‌కుమార్‌ను, ఫాదర్ ఇన్నారెడ్డిని ఘనంగా సత ్కరించారు. ఈ కార్యక్రమాల్లో చర్చి కమిటీలసభ్యులు, భారీ సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో గురువులే కీలకం

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 16*



విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో గురువులే కీలకం అని సీనియర్ విద్యార్థులు భూరెడ్డి చిత్తరంజన్ రెడ్డి, మంత్రి మధు లు అన్నారు. వారు తేర్యాల యు పి ఎ స్ 20032004 లో , 7వ తరగతి పూర్తి చేసిన పూర్వపు విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి గురువులు బోడిగే సోమయ్య,వంచ కొండల్ రెడ్డి సామ అనిత,తోగిటి ఈశ్వరీ లను శాలువాలతో, పూల బోకే లతో సన్మానం చేసి అప్పటి జ్ఞాపకాలను నేమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాజ శ్రీను, నల్ల మల్లేష్, పడకంటి వెంకటాచారి,మోటే రాజు,మోటే, గణేష్, దొంతిరి నందీశ్వర్ రెడ్డి,చిరంజీవి,మోసిన,విజయ,కల్పన,శ్రీలత, తదితదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

*మెళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం విష్ణు సహస్రనామ పారాయణములు, అభిషే కములు, సహ స్రనామ అర్చనలు, హారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెం కట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాముకుంటలో మృతురాలి కుటుంబానికి రంగ నరేష్ గౌడ్ సాయం

*రాజాపేట, జనవరి 16 ప్రభాతవార్త*

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో ఇటీవల తిప్పగల ఎల్లమ్మ మరణించగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు రంగ నరేష్ గౌడ్ గురువారం 50 కిలోల సన్న బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని పాండు, ఎండి షరీఫ్, వెంకటపురం రమేష్,ఎండి షరీఫ్, సిద్దోల్ల రాజయ్య, వెంకటరమణ, ప్రకాష్ రాజు, వెంకటాపురం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత: మృతురాలి కుటుంబానికి జై భీం ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో వెంకటాపురం రమేష్, ప్రకాష్, జ్యోతి బాబు, బేగంపేట రాజయ్య, వట్టిపల్లి రాజు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల కోసం ఐక్యంగా పని చేయాలి

**.ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి మారపంగు రామంజయ్య**

*మోతె,జనవరి16,ప్రభాతవార్త:*



హక్కుల కోసం ఐక్యంగా పని చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి మారపంగు రామంజయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళాజాతను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణతోపాటు అనేక సామాజిక ఉధ్యమాలు నిర్వహించడం జరిగిందని ,సకల వర్గాల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించి పని చేయడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించి మద్దతు ప్రకటించాలని కోరారు.ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో జరిగే లక్ష డప్పులు,వెయ్యి గొంతుల కార్యక్రమంలో డప్పుతో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో యంజెఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్,కళాకారులు పల్లెల రాము,పొడపంగి దేవయ్య, డి.చిరంజీవి,యు.నాగార్జున,జి.బక్కయ్య,అంజి,డి.ఉపేందర్,డి.కృష్ణ భారత్,తదితరులు పాల్గొన్నారు.

## అబ్బూరి సర్కిల్ పేరు తొలగించిన అధికారులు నిరసనగా డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మ దహనం

*మధిర జనవరి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ రింగ్ రోడ్ లో అబ్బూరి సర్కిల్ పేరిట కొనసాగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది గురువారం తొలగించారు. బుధవారమే ఈ చర్యలను పూర్తి చేయాల్సిన ఆదేశాలతో సర్కిల్ కు చేరుకున్న రెవిన్యూ పోలీస్ యంత్రాంగానికి గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి రామకృష్ణ సతీమణి సంధ్యారాణి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఒకరోజు సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని కోరారు. గురువారం మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయకపోవడంతో తిరిగి తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్కిల్లో ఏర్పాటు చేసిన పేర్లను సంబంధిత ఇతరత్రా లను తొలగించారు

## క్రికెట్ పోటీలో గెలుపొందిన కొండాపురం జట్టు

*తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్లో జగదేవ్పూర్ మండలం మునిగడప గ్రామ జట్టు పైన తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామ జట్టు ఫైనల్ లో 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు నిర్వాహకులు కప్పుతో పాటు పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యు వకులు పాల్గొన్నారు

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

*మెళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం విష్ణు సహస్రనామ పారాయణములు, అభిషే కములు, సహ స్రనామ అర్చనలు, హారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెం కట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారం తో కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో, వెలిశాల గ్రామానికి చెందిన, సాకి అనిత కు 40,000 వెల రూపాయలు చెక్కు కోడిదెల శారదా కు 60,000 వెల రూపాయలచెక్కు గురువారం నాడు అందజేశారు . ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకు వేణురావు సంకేపెల్లి దామోదర్ రెడ్డి మొరిగాలా సోమయ్య పొన్నం వెంకన్న ఆకుల రమేష్ గౌడ్ చిలకల శ్రీశైలం సట్టు నర్సయ్య ఏపూరి రాములు గాజే వీరయ్య.. అలకుంట్ల లక్ష్మి మల్లయ్య మాజీ వర్డ్ మెంబర్ అలకుంట్ల కృష్ణ గోలి రాజు రెడ్డి గారు.అలకుంట్ల రామచంద్రు



అలకుంట్ల లింగయ్య చిత్తలూరి సోమయ్య సిపిఎం నాయకులు, దుపటి సత్తయ్య చిత్తలూరి అనిల్ గౌడ్ చిత్తలూరి పరమేష్ గౌడ్ కుంభం యాకన్నా ఇరువురి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. భద్రత మాసోత్సవల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తుచేశారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ




జరిమానా తప్పదు అని హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సార్ ఎస్పీ కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించాలి

### . బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాడుదుల

### రజిత లింగరాజు యాదవ్

.నూతనకల్.. జనవరి 16 ప్రభాతవార్త..

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు గాడుదుల రజిత లింగరాజు యాదవ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ 69 డిబిఎం కాలువలో రైతులతో కలిసి బైఠాయించి మాట్లాడారు. గత ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఎడారిగా ఉన్న తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఎస్ ఆర్ ఎస్ పి కాలువల ద్వారా నీరు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశాడని తెలిపారు ప్రతి సంవత్సరం రెండు కార్లకు సరిపడా సాగునీరు అందించి రైతులకు ఏనాడు నీటి సమస్య లేకుండా చేసిందని అన్నారు.మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా రుణమాఫీ, రైతు



భరోసా, వికలాంగుల, పెన్షన్ దారులకు పెన్షన్ పెంపు వంటి అనేక పథకాల విషయంలోనూ విఫలమైందని అన్నారు. రానున్నది వేసవికాలం సీజన్ కాబట్టి రైతులకు సాగునీరు చాలా అవసరమని ఇప్పటికైనా అధికారులు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు లు స్పందించి రైతుల అవసరాలను గుర్తించి ఎస్సారెస్పీ కాలువ ద్వారా మండల ప్రజలకు సాగునీరు అందించే ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డ్ సభ్యులు శీలం నారాయణ, కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, దంతాల రామస్వామి, రైతులు మల్లయ్య, వెంకన్న, బిక్షం, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త.




మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు అని తిరుమలగిరి ఎస్సై సురేష్ అన్నారు. భద్రత మాసోత్సవల్లో భాగంగా తిరుమలగిరి పట్టణంలో వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని అయినా కానీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన తెలిపారు మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే వారికి జరిమానా తప్పదు హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు చైర్మన్ ని సన్మానించిన గంగయ్య

. నూతనకల్... జనవరి 16 ప్రభాతవార్త..

. తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయినటువంటి దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర చైర్మన్ గా నియమించబడి పోలే బోయిన నరసయ్య యాదవ్ గురువారం ప్రమాణ స్వీకారం చేయడంతో



వారిని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు

## రైతు భరోసా సర్వేకు రైతులు సహకరించాలి

మద్దిరాల/ జనవరి 16: ప్రభాతవార్త:

రైతు భరోసా సర్వేకు రైతులు ప్రజలు సహకరించాలని తాసిల్దార్ అమీన్ సింగ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రావ ఎచంద్రపురం గ్రామంలో రైతు భరోసా ఫీల్డ్ సర్వే పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 జనవరి నుంచి 20 జనవరి వరకు జరిగే రైతు భరోసా సర్వేను సహకాలంలో అధికారులు పూర్తి



చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోహర్, రెవెన్యూ అధికారులు భాస్కర్, ఉపేందర్, రైతులు రఘుపతి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోస పై అవగాహన సదస్సు

తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త




రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రత్యేక అవగాహన సదస్సు తిరుమలగిరి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు కొత్త రేషన్ కార్డుల జారీ చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు గురించి సర్వే చేయుటకు మూడు టీములు గాను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. తాసిల్దార్ హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె నరసింహారావు , నాయబ్ తహసీల్దార్ ఎస్ కే జాన్ మమ్మద్ మున్సిపల్ కమిషనర్ వెంకటమణికరణ ఎంపీడీవో లాజర్ వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మండల సర్వేయర్ అలెన్ జోసఫ్ ఏ ఈ ఓ ఉపంచాయతీ సెక్రటరీలు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు పంపిణీ

తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం మండల పరిధిలోని కొట్యానాయక్ తండ గ్రామపంచాయతీలో , సంక్రాంతి పండుగ సందర్భంగా, కె ఎన్ టి బంజార రాయల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలో ప్రథమ ద్వితీయ స్థాయి క్రీడాకారులకు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి 10,000/ షీల్డ్ మెడల్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సేల్ అధ్యక్షులు జయపాల్ నాయక్,రాష్ట్ర కమిటీ సభ్యులు కల్వలా నరేష్,సూర్యాపేట జిల్లా నాయకులు మొగలి ప్రసాద్,జాటోతు చిరంజీవి,తునికి బద్రి, దువ్వ గిరి,సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు లావుడ్యా వెంకన్న, కత్తి శ్రీనివాస్,ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య కిట్టు నాయక్,హరిదాస్,రమణ ధరావత్ జుమ్మిలాల్ మాజీ సర్పంచ్ ,హైమావతి రామోజీ ధరావత్ రంగమ్మ రవి, మాజీ ఎంపిటిసి దాస్య,కుర్ర శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ధరావత్ బీముడు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ చీన తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తుదారుల జాబితాలపై విచారణ చేపట్టిన మండల అధికారులు

.నూతనకల్.. జనవరి 16 ప్రభాతవార్త

..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ వంటి పథకాలపై దరఖాస్తు చేసుకొని అందించిన జాబితాలపై అధికారులు గురువారం విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బాలు మాట్లాడుతూ పథకాలు పొందడానికి అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులపై ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన టీముల సహాయముతో విచారణ చేపట్టి తయారు చేసిన జాబితాను ఈ నెల 21నుండి 24వరకు జరిగే గ్రామ సభలలో ప్రదర్శించి తదుపరి ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు,వ్యవసాయ అధికారి మురళి బాబు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

నడిగూడెం, జనవరి 16, వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. అధికారులు సర్వే ప్రారంభించిన నేపథ్యంలో వాస్తవాలను పరిగణలోకి తీసుకొని అర్హులందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందజేయాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరకక వలస వెళ్తున్నారన్నారు. వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగము అధికం కావడంతో పనులు దొరకడం లేదన్నారు. ఉపాధి పనులు సంవత్సరం లో తక్కువ రోజులు కల్పించడంతో ఆర్థికంగా ప్రయోజనం కలగడం లేదన్నారు. ఎంతోమంది వ్యవసాయ కూలీలు గ్రామాల నుంచి పట్టణాలకు పనుల నిమిత్తం వలసలు వెళ్తున్నారన్నారు. అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేయాలి

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవా




ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మెలుగూరి గోపయ్య (గోపి ) రైతులను కోరారు. గురువారం రత్నవరంలో నిర్వహించిన గుడ్ మార్నింగ్ ఫార్మర్ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సీజన్లో ఒక మడి లేదా అర ఎకరంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సహజ సిద్ధ పద్ధతులను పాటించి సాగు చేపట్టాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అని రైతులకు అవగాహన కల్పించారు.

## లొట్టి పాయె... ప్లాస్టిక్ వచ్చే

చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త


:గీత కార్మికులు తాటి కల్లును పూర్వకాలం నుంచి మట్టిపాత్రల (కుండలు,లొట్లు) ద్వారా తీస్తున్నారు. ఎందుకంటే మట్టి పాత్రల్లో నిల్వ చేసిన కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని చాలా మంది నమ్మకం. ప్రస్తుతం



గ్రామాల్లో మట్టితో కుండలు తయారుచేసే వారు లేకపోవడంతో కొరత ఏర్పడింది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఓ గీత కార్మికుడు మట్టి లొట్ల స్థానంలో ప్లాస్టిక్ సీసాలతో కల్లును సేకరిస్తున్నాడు. ఈదృశ్యాన్ని ప్రభాతవార్త ప్రతినిధి క్లిక్ మనిపించాడు.

## వైభవోపేతంగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## పోలీస్ స్టేషన్లో వికలాంగుల హక్కుల చట్టం తక్షణమే అమలు

క్రైమ్ ఖమ్మం జనవరి 16 ప్రభాతవార్త :

తల్లి గర్భం నుండి పుట్టుకతో అవయవ లోపంతో జన్మించి భూమ్మీద నివసిస్తున్న ప్రతి వికలాంగుడు సమాజంలో భారత పౌరుడే సకలాంగులు వికలాంగుల్ని కించపరిచిన వేధించిన అసభ్యకరంగా ప్రవర్తించిన అట్టి వారిపై దివ్యాంగుల చట్టం కీలక ఆదేశాలు జారీ చేసింది 2016 సెక్షన్ 92 పురస్కరించుకొని అవమానాలు మాన మర్యాదలకు భంగం కలిగించిన శిక్షార్హులు ఒకవేళ వారిపై పెత్తనం చేసిన గాయపరిచి మోసగించిన వాడుతున్న భావజాలంపై కఠిన చర్యలకుగురవుతారు కొన్ని సందర్భాల్లో సహాయ పరికరాన్ని ధ్వంసం చేసిన వాయికి సాక్ష్యదారలతో పని లేకుండా శిక్షింపబడుదురు ఆరు నెలల నుండి పది సంవత్సరాల జైలు శిక్ష తోపాటు భారీ జరిమానా కూడా విధించబడుతుంది ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలకమైన ఆదేశాలు జారీ చేసింది అన్ని పోలీస్ స్టేషన్లో వికలాంగుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని పేర్కొంది వికలాంగులు అన్ని రకాల వేధింపులు నుండి రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను ఉత్తరంలో వెలువరించింది పోలీస్ శిక్షణలో వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ కల్పించాలని స్పష్టమైన ఉత్తర్వులు విడుదల చేసింది కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులోచట్టం పగడ్బందీగా పక్కా ప్రణాళికతోఅమలు చేయాలని వివరించింది

## కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవా



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గుండు అనంతరాములు సరస్వతి దంపతులు 10,116 రూపాయలు గురువారం విరాళంగా అందజేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండవెంకటసత్యనారాయణ,కోశాధికారి వందనపు సూర్యప్రకాశ్ రావు వందనపు దయాకర్ దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు.

### ఇవిఎం గోడౌన్ వద్ద

## పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 16, ప్రభాత వార్త :

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించా రు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిప్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేత

### ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయాలని వైద్యుల డిమాండ్

### సమ్మెలో ఆరోగ్యశ్రీ సేవల ఆసుపత్రులు పండగ అనంతరం ఇబ్బంది పడుతున్న జనం

ఖమ్మం, జనవరి 16 ప్రభాత వార్త:

ఆనాటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ సేవలు నేడు అనేక అవాంతరాలను ఎదుర్కొంటుంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1200 కోట్లు ఆరోగ్యశ్రీ ద్వారా నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. 12 నెలలుగా ఈ హెచ్ ఎస్, జె హెచ్ ఎస్ బిల్లులు విడుదల చేయకుండా తీవ్రత జాప్యం చేస్తూ ఉండటంతో ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల నిర్వాహకులు వైద్య సేవలు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నెట్వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ ఇప్పటికే అనేక దఫాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లింది. బాకీ పడిన సొమ్ము వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఈనెల 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. పండగ సెలవులు రావడంతో ఈ సమ్మె కొంత స్తబ్దతగా కొనసాగుతూ వచ్చింది. సంక్రాంతి సెలవులు ముగియడంతో రోగులు పెద్ద ఎత్తున ఆస్పత్రులకు వచ్చి వైద్య సేవలు పొందెందుకు ప్రయత్నం చేస్తుండగా అందుకు ఆస్పత్రుల నిర్వాహకులు ఆరోగ్యశ్రీ సేవలను వైద్యులు నిరాకరిస్తున్నట్లు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ సేవలకు చెందిన ఆసుపత్రిలో రోగులతో కిటకిటలాడుతున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులు సమ్మెకు దిగడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె చేయటం లేదని కొన్ని ఆస్పత్రులు పైకి చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆరోగ్యశ్రీ సేవలు నిరాకరిస్తున్నారు.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో తీసుకొచ్చినప్పటికీ, ప్రస్తుతం అదే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలపై అంతగా శ్రద్ధ చూపబడవు పలు విమర్శలకు తావిస్తుందని రోగులు వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రతి రోజు ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం తీసుకుంటున్న నేపథ్యంలో ఒకసారిగా ఈ సేవలకు నిలుపుదల చేయటం వల్ల నిరుపేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నెట్వర్క్ ఆస్పత్రుల సమస్యలు పరిష్కరించటం ఉత్తమం మార్గంగా ఉంది.



## జైపాల్ రెడ్డి జీవితం నేటి తరానికి పూర్తిదాయకం

హుజూర్ నగర్ టౌన్, జనవరి 16, (ప్రభాతవార్త):



మాజీ కేంద్రమంత్రి దివంగత కాంగ్రెస్ జాతీయ నాయకుడు సూదిని జైపాల్ రెడ్డి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఎస్ కే మన్సూర్ అలీ అన్నారు. సూది ని జైపాల్ రెడ్డి 83 వ జయంతి ని గురువారం కాంగ్రెస్ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలోఘనం గా నిర్వహించి ఆయన మాట్లా డుతూ ఉత్తమ పార్ల మెంటే రియన్, మాజీ కేంద్ర మంత్రిగా సూదిని జైపాల్ రెడ్డి దేశానికి అందించిన సేవలు ఎనలేనివి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలువలు కలిగిన కాంగ్రెస్ నేతగా రాష్ట్ర కేంద్ర స్థా యి లో చేపట్టిన ప్రతి పదవికి వన్నెతెచ్చిన గొప్ప వ్యక్తి సూదిని జైపాల్ రెడ్డి అన్నా రు. పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి అన్ని వర్గా లకు అన్ని రంగాల అభి వృద్ధికి కృషి చేశారన్నారు. ముస్లిం మైనా ర్టీలకు అనేక సంక్షే మ పథకాల అమలు కోసం ఆయన చేసిన కృషి గొప్పదన్నా రు. ఆయన ఆశయా ల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపో తల పథకానికి జైపాల్ రెడ్డి పేరు ను ఖరారు చేస్తూ తెలంగాణ మంత్రిమండలి తీర్మా నించి నందుకు తెలంగాణ ప్రభు త్వా నికి ఆయన కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయ కులు షేక్ బిక్కన్ సాహె బ్, మహమ్మద్ శంషుద్దీన్, సయ్యద్ అజ్మతుల్లా, షేక్ జానీ మియా షేక్ ఖాదర్, ఎండి జలీల్, ఎండి రహీం, షేక్ హుస్సేన్, షేక్ పాష షేక్ మీరా, షేక్ నాగుల్, ముస్తఫా జానీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు సాగు భూముల సర్వే

అడ్డగూడూరు, జనవరి 16 (ప్రభాతవార్త):



రైతు భరోసా అమలుకు సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు గురువారం మండల ంలోని కంచనపల్లి గ్రామంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణ, తాహశీల్దార్ శేషగిరిరావుతో కలిసి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. వారి వెంట ఏవో పాండురంగ చారి, ఏఈవో దయాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, సర్వేయర్ శ్రీ కుమార్, పంచాయతీ కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

తుర్కపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహిస్తున్న సర్వేను పార దర్శకంగా నిర్వహిం చాలని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ అన్నారు. గురువారం తు ర్కపల్లి మం డలం వీరారెడ్డిపల్లి గ్రామంలో రైతు భరోసా, ల్యాండ్ పరిశీలన, రేషన్ కార్డుల సర్వేను, తిరుమలాపూర్ గ్రామంలో రేషన్ కార్డుల సర్వే, తుర్కపల్లి మండల కేంద్రంలో రేషన్ కార్డుల సర్వేను, ఇందిరమ్మ ఇండ్లపై సర్వేను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, రెవెన్యూ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు ,పంచాయితీ కార్యదర్శులు, ఏఈవోలు పాల్గొన్నారు

## పుట్టగూడెంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన రాంజీ నాయక్ చౌహాన్

రాజాపేట, జనవరి 16 (ప్రభాతవార్త

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామం లో గురువారం క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ లను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ. సెల్ అధ్యక్షులు ముడవాత్ రాంజీ చౌహాన్ యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ముందటిగా గ్రామభివృద్ధి చెందాలని గ్రామం లో విద్యార్థులు విద్య, క్రీడల్లో ముందుండాలని యువకులు అభివృద్ధి బాటలో భాగస్వామ్యం కావాలని కోరారు. తాను కూడా పేద కుటుంబం నుండి వచ్చినట్లు వివరిస్తూ గత 13 సంవత్సరాల నుండి తాను ఇట్లాంటి సేవలందిస్తున్నట్లు చెప్పారు. పుట్టగూడెం గ్రామంలో చదువుకున్న పేద విద్యార్థులకు చదువుల్లో కానీ క్రీడా రంగంలో కానీ వారికీ పూర్తిగా సహాయ సహకారాలు అందించనున్నట్లు, రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రానించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడవత్ హరిదాస్ నాయక్, భూక్యా నరేష్ నాయక్, మాలోత్ వెంకటేష్ నాయక్, మాలోత్ దుర్గాప్రసాద్, మురారి, విష్ణు, భారత్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత విద్యార్థులు రాంజీ నాయక్ చౌహాన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

భువనగిరి రూరల్ జనవరి 16 (ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆటో డ్రైవర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ.. రోడ్లపై జరుగుతున్న ప్రమాదాల పట్ల వాహనదారులు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, లైసెన్సు, బండి ఒరిజినల్ పేపర్లు లేకుండా వాహనాలు నడపడం నేరమని, రూల్స్ ని పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఆల్కహాల్ తీసుకొని వాహనాలు నడిపినా, ఆటో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, రాంగ్ రూట్ లో వెళ్లి ప్రమాదాలకు కారకులైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పాటించవలసిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఇమ్రాన్, ఆనంద్ శ్యాం ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, పలు ఆటో యూనియన్ల డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

ఆత్మకూరు(ఎం) జనవరి 17 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొండ ఆనంద్ ఏకైక కుమారుడు కొండ శ్రీకాంత్(27) ఆటో డ్రైవర్ గా పని చేస్తూ స్వగ్రామం నుండి హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడి బుధవారం మృతి చెందడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి రూ. 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, నాయకులు సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నాతి స్వామి, నాతి రాజు, గర్దాసు లింగయ్య, కొండపల్లి అబ్బసాయిలు యాస సురేందర్ రెడ్డి, గట్టు శంకర్, పాశం శేఖర్ రెడ్డి, యాస మహేందర్ రెడ్డి, బూడిద స్వామి, మజ్జిగ మల్లయ్య, రాంబాబు, బూడిద వెంకన్న, యాస కొండల్ రెడ్డి, లోడి నాగరాజు, బోడిగే శేఖర్, లోడి ప్రదీప్, కోల ఆదిలక్ష్మి, పారుపల్లి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## కాలిన పూరిగుడిసె కుటుంబానికి జెల్ల పరమేష్ గౌడ్ సాయం

రాజపేట, జనవరి 16 (ప్రభాతవార్త

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నవీన్ పూరిగుడిసె ప్రమాదవశాత్తు కాలి బూడిదైపోయి సుమారు 8 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లగా బేగంపేటకు చెందిన సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సాయం వెంటనే అందజేశారు. ఈ సందర్భంగా ఇంజ నరేష్, గ్రామస్తులు పరమేష్ ను అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

## మాజీ డీసీసీబీ ఛైర్మను కలిసిన వెంకటేష్

ఆలేరు జనవరి 16 (ప్రభాతవార్త



ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాదాయ ఆలయ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో మాజీ డీసీసీబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాశికంటి శ్రీనివాస్, బోడపట్ల సిద్దులు, అంబాల హరీష్, పత్తి వెంకటేష్, ఆలేటి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మోత్కూర్ జనవరి 16 (ప్రభాతవార్త.



మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తండ్రి గుంటి పురుషోత్తం గుండెపోటుతో మరణించడంతో తుంగతుర్తి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య గురువారం ఆయన పార్థివ దేహానికి పూలదండతో నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని కడియం రామచంద్రయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం, మోత్కూర్ మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, గొర్ల నరేందర్, కంచర్ల మంజుల సోమిరెడ్డి, బూత్ అధ్యక్షులు ముక్కామల గణేష్, తీగల శ్రీధర్ గౌడ్, ముక్కామల మహేష్, కందికట్ల అజయ్, నల్లబోలు వెంకటేష్, వల్లపు మల్లేష్ యాదవ్, కడమంచి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పాలడుగు వాసి శివశంకర్

మోత్కూర్ జనవరి 16 (ప్రభాతవార్త.



మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన బోడిగె శివశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీని పొందారు. విశ్వవిద్యాలయంలోని చరిత్ర విభాగం నుండి ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ పర్యవేక్షణలో ట్రైబల్ రిలీజియన్ ఇన్ ఇండియా : ఎ స్టడీ ఆఫ్ గోండ్స్ అండ్ కొండారెడ్డీస్ ఇన్ తెలంగాణ (1936 2020 ఏ.డి) అన్న అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసం సమర్పించినందుకు శంకర్ కు డాక్టరేట్ లభించింది. పరిశోధనలో భాగంగా తనకు సహకారాన్ని అందించిన పర్యవేక్షకులు ప్రొఫెసర్ సత్యనారాయణ, తల్లిదండ్రులు బొడిగె యాదయ్య, ఎల్లమ్మ, సోదరులు రవి, రఘు, చెల్లి, బావ చంద్రకళ, లింగస్వామి, కోడలు హస్వికాగౌడ్ కు శంకర్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతమైన పాలడుగు నుండి డాక్టరేట్ శంకర్ కు పరిశోధకులు, విద్యావేత్తలు, బంధుమిత్రులు శుభాకాంక్షలు చెప్పారు.

## సావిత్రమ్మ (ఎస్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రీడలు

నాగారం జనవరి 16 (ప్రభాతవార్తానాగారం



మండల కేంద్రంలో సావిత్రమ్మ ఎస్ పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు గురువారం రెండో రోజు రసవంతంగా కొనసాగుతున్నాయి. విజయం కోసం జట్లు నువ్వా నేనా అనే రీతిలో తలబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో గుండా గాని అంజయ్య ఎలుక సైదులు అనంతుల సత్తయ్య చిప్పలపల్లి సోమయ్య చిప్పలపల్లి రాములు చిప్పలపల్లి చిరంజీవి కూరం వెంకన్న కన్నెబోయిన భద్రయ్య దేవరకొండ మురళి వంగూరి అంజయ్య బాలమ్మ చిప్పలపల్లి ఎల్లయ్య చిప్పలపల్లి పందు గ్రామ ప్రజలు క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు

## భక్త బృందం సభ్యురాలికి ఆర్థిక సాయం.

రాజపేట జనవరి 16 (ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట హరే రామ హరే కృష్ణ భక్త బృంద సభ్యురాలు బొమ్మిడి లలిత 25 ఏళ్ల కూతురు చనిపోగా బృంద సభ్యులు అందరూ కలసి ఆర్థిక సాయం గురువారం చేశారు. బొమ్మిడి లలిత కుటుంబానికి హరే రామ హరే కృష్ణ భక్త బృందం సభ్యులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ భక్త బృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ , ఉపాధ్యక్షులు భోగ వసంత, కార్యదర్శి భోగ నిర్మల, కోశాధికారి చెడదీపు శ్రావణి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, చెడదీపు అంబాబాయ్, జెల్ల మానస, కాముని జయలక్ష్మి, శ్రీ రాములు, ఉమ, దిలీప్ లు పాల్గొన్నారు.

# ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

రామన్నపేట, జనవరి 16 ప్రభాతవార్త

ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి రాజకీయాలకు చుక్కాని లాంటిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురు వారం సుందరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి, కామ్రేడ్ కొండకింది శ్రీనివాస్ రెడ్డి స్మారక భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారావ ములు లకు,జిల్లా నాయకత్వానికి స్వాగతం పలికారు.కళాకారుల ఆటపాటలతో ఉత్సాహపూరితంగా ప్రారంభము కాగ అనంతరం జరిగిన బహిరంగ సభలో తమ్మినేని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములతో కలిసి మాట్లాడుతూ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం స్వచ్ఛమైన కమ్యూనిస్టు విలువలను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించిన వారు ఉత్తమ పార్లమెంటేరియన్ గా, తెలంగాణ సాయుధ సాయుధ పోరాటానికి సారధిగా, చిన్నతనంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి తన జీవితాన్నే పేదలకు అంకితం చేసినవాడు సుందరయ్య అని గుర్తు చేశారు. అలాంటి నాయకుడి విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుమేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశ ం,బూరుగు కృష్ణా ఒడ్డి,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్లూరి అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ ఎండి రషీద్,నాయకులు జంపాల అండాలు,బొడిగే రజిత, కొమ్ము అంజమ్మ, సంగి లింగ స్వామి, కొమ్ము అంజయ్య,ఎర్ర సాయిలు, పాలకూరి నరసింహ,లతీఫ్ బొడిగె సుదర్శన్,జంగిలి కుమార్, ముక్కామల మల్లేశం, ఇర్వి రవి, బీమ్రాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా సర్వే ప్రారంభం

మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త

రైతులకు పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా పథకం అమలులో భాగంగా సాగు యోగ్యం కాని భూముల వివరాలసేకరణకు రెవిన్యూ, వ్యవసాయశాఖ అధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ హరిబాబు, మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్‌లు మాట్లాడుతూ మండలంలోని5 బృందాల అధ్వర్యంలో 24 రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20 వరకు క్షేత్రస్థాయిలో సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలసేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మండలంలోని జప్తీవీరప్పగూడెం, అన్నారం, అలగడప, హైదలాపురం, తడకమళ్ల,తక్కెళ్లపాడ్, గూడూరు, కృష్ణాపురం, నందిపహాడ్ గ్రామాల్లో సర్వే నిర్వహించి పడావు భూముల వివరాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, ఏఈఓలు రమేష్‌నాయక్, షఫీ, పంచాయతీకార్యదర్శులు వెంకటరమణ, పాక రాజశేఖర్‌యాదవ్, శ్రీకాంత్, కోడిరెక్క శైలజా, బంటు మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలన పక్కగా చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త



:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల బృందాలు రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను ఆమె వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూభారతిలోని జాబితా ద్వారా వెలిమినేడులో గుర్తించిన వ్యవసాయేతర భూములైన నాలా లేఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలున్న భూముల వివరాలను నమోదు చేస్తున్నరా, లేదా అని పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈసర్వే బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ, రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉందని, వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితాను మరోసారి పరిశీలించి పక్కగా జాబితా రూపొందించాలని ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిట్యాల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈసందర్భంగా ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించింది. తహశీల్దార్ కార్యాలయానికి భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తహశీల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తదితరులు ఉన్నారు.

# కులగణన సర్వేనే ప్రమాణికం

**-తీరిన రేషన్‌కార్డుల లెక్క-కార్డులేని కుటుంబాలు 16,474**

**-చెత్తబుట్టల పాలైన దరఖాస్తులు**

**-లబోధిబోమంటున్న లబ్ధిదారులు**

**-గ్రామీణ ప్రాంతాలలో అంతా గందరగోళమే**

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులతో పాటు రేషన్‌కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు చెత్తబుట్టల పాలు అయ్యాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 28 నుంచి జనవరి 06,2024 వరకు ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇదిలా ఉండగా ... ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులను ప్రమాణికంగా తీసుకోకుండా గత నెలలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబసర్వేలో తేలిన లెక్కల ప్రకారమే రేషన్‌కార్డుల మంజూరుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో గల 421 గ్రామపంచాయతీల్లో 16,474 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు సర్వే అధికారులు గుర్తించారు. ఇందులో అడ్డగూడూరు మండలంలో 764, ఆలేరు మండలంలో 557, ఆత్మకూరు మండలంలో 737, భువనగిరి మండలంలో 880, బీబీ నగర్ మండలంలో 1224, బొమ్మలరామారం మండలంలో 609, భూదాన్‌పోచంపల్లి మండలంలో 668, చౌటుప్పల్ మండలంలో 782, గుండాల మండలంలో 771, మోత్కూరు మండలంలో 406, మోటకొండూర్ మండలంలో 567, నారాయణపురం మండలంలో 917, రాజాపేట మండలంలో 908, రామన్నపేట మండలంలో 1167, తుర్కపల్లి మండలంలో 667, వలిగొండ మండలంలో 1513, యాదగిరిగుట్ట మండలంలో 546 చొప్పున రేషన్‌కార్డులు లేనట్లు 13,678 కుటుంబాల లెక్క తేల్చారు. జిల్లా పరిధిలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో 2,796 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు, అందులో ఆలేరు మున్సిపాలిటీలో 278, భువనగిరి మున్సిపాలిటీలో 847, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 285, పోచంపల్లి మున్సిపాలిటీలో 250, చౌటుప్పల్ మున్సిపాలిటీలో 732, మోత్కూరు మున్సిపాలిటీలో 404 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు సమగ్ర కుటుంబ సర్వేలో తేలినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... గత కొన్నేండ్లుగా తమ కుటుంబసభ్యుల పేర్లను రేషన్‌కార్డులో చేర్పాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 35,683 మంది ధరఖాస్తులు చేసుకోగా ... 2186 మంది తమ పేర్లను కరప్షన్ చేయాలంటూ వచ్చిన ధరఖాస్తుల జోలికి వెళ్ళకుండా కేవలం సమగ్ర కుటుంబసర్వేలో గుర్తించిన రేషన్‌కార్డుల వివరాలనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించడంతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. ప్రస్తుతం జిల్లాలో భువనగిరి డివిజన్ పరిధిలోని 12 మండలాల్లో 331 రేషన్‌షాపుల ద్వారా 1,39,900ల రేషన్‌కార్డులను చౌటుప్పల్ డివిజన్ పరిధిలో గల 5 మండలాల్లో 184 షాపులకు గాను 77,812 రేషన్‌కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రభుత్వం నిలువ నీడ లేని నిరుపేద కుటుంబాలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలనే బృహత్కర లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం నూతన రేషన్‌కార్డుల మంజూరికి పచ్చజెండా ఊపిన ప్రజాపాలనలో వచ్చిన కొత్త రేషన్‌కార్డుల ధరఖాస్తులను చెత్తబుట్టల పాలు చేసే వైనంగానే అధికారులు పట్టించుకోకుండా కేవలం సమగ్ర కుటుంబసర్వేలో తేల్చిన లబ్ధిదారులనే పరిశీలించి గ్రామ సభల్లో అర్హులైన లబ్దిదారుల జాబితాను వెల్లడిస్తామని స్పష్టంగా ప్రకటిస్తుండడంతో అనేకమంది లబ్దిదారులు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలే పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సమగ్ర కుటుంబసర్వేలో గుర్తించిన జాబితాలో గల్లంతైన అర్హులైన లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించి త్వరలో నిర్వహించనున్న గ్రామ సభల్లో అర్హుల జాబితాల్లో చేర్చకపోతే క్షేత్రస్థాయిలో అనేక గందరగోళ పరిస్థితులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన నిరుపేదల దరికి రేషన్‌కార్డులు చేరేలా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న గందరగోళ పరిస్థితులకు ఏ మేరకు చెక్ పెడతారో వేచి చూడాల్సిందే.



